# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
# వార్త
శనివారం 22, జూన్ 2024 16 పేజీలు









2 లో..

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

యోగాకు కులం, మతం ఉండదు : కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

భద్రాద్రి రామయ్య సేవలో వికారాబాద్ కలెక్టర్ 4లో..



16 లో..

## పాఠశాలల మరమ్మతుల పనులను వేగవంతం చేయాలి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్



8 లో..

## పతనమవుతున్న అటవీ భూములు

- దోజర్లతో ఫారెస్టు భూములను సదనం చేస్తున్న ఆక్రమణదారులు
- పట్టించుకోని ఉన్నతస్థాయి అధికారులు






















## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**యోగకు కులం, మతం ఉండదు యోగ అందరిది**

**యోగాసనాలు వేసిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం కల్చరల్, జూన్ 21, ప్రభాతవార్త: యోగ కొందరిది కాదని, ఇది అందరిదని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. యోగ ఒక కులం, మతం, వర్గం, భాషకు సంబంధించింది కాదని ఎన్నో ఏళ్ల నుంచి తరతరాలుగా వస్తుందని పెద్దలు ఇచ్చిన ఆస్తిగా యోగాను కలెక్టర్ అభివర్ణించారు.10వ అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో జిల్లా ఆయుష్, యువజన క్రీడల శాఖలు సంయుక్త ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రాజగోపాల్‌తో కలిసి కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం యోగ సాధకులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు.మనమందరం ఆరోగ్యంగా ఉండాలంటే శారీరకమైన శ్రమ ఒక్కటే సరిపోదని, మానసికంగా కూడా ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఆందోళనలు మానసిక ఒత్తిడి తగ్గించుకోవడానికి యోగాసనములు



ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఏసమస్యకైన పరిష్కరించే ధైర్యం యోగ మాత్రమే అన్నారు. వివిధ రకాల వ్యాయామాలతో మానసిక దృఢత్వాన్ని పొందుతామని తద్వారా పూర్తి ఆరోగ్యంగా జీవిస్తామన్నారు. సమయం కుదరడం లేదని అంటుంటారని పరిస్థితిని బట్టి ఒకటి, రెండు నిమిషాలు కూడా యోగ చేయవచ్చన్నారు. ఒత్తిడిని జయించి మానసిక ప్రశాంతత పొంది శరీర దృఢత్వం రావాలంటే యోగ తప్పనిసరి అన్నారు. 2024 సంవత్సరానికి అంతర్జాతీయ యోగ దినోత్సవముగా యోగఫర్ సెల్ఫ్ అండ్ సొసైటీగా చెప్పడం జరిగింది. కాబట్టి ప్రతి ఒక్కరు ఈ రోజు నుండి తప్పకుండా ఎంతో కొంత సమయం యోగా కోసం కేటాయించాలన్నారు. అనంతరం యోగ కేంద్ర నిర్వాహకులు, గురువులను వేదికపైన సన్మానించటం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ అధికారి సునీల్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, డా.రాంచందర్‌రావు, డాక్టర్ రవికుమార్, ఖమ్మం అర్బన్ తహశీల్దార్ స్వామి, అధికారులు పాల్గొన్నారు.

## హాస్టల్ సంక్షేమ అధికారి, డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ పరీక్షల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు

**జూన్ 24 నుంచి పరీక్షలు**

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్**

ఖమ్మం, జూన్ 21, ప్రభాతవార్త: హాస్టల్ సంక్షేమ అధికారి, డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ పరీక్షల నిర్వహణకు అధికారులు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఖాళీగా ఉన్న హాస్టల్ సంక్షేమ అధికారులు, డివిజనల్ అకౌంట్స్ అధికారి పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసి, దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు సిబిఆర్‌టి విధానం ద్వారా జూన్ 24 నుంచి జూన్ 29వరకు హాస్టల్ సంక్షేమ అధికారులు, జూన్ 30 నుండి జూలై 4వరకు డివిజనల్ అకౌంట్స్ అధికారి పరీక్షలను నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. జిల్లాలో 8 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రతి రోజు ఉదయం 10.00గంటల నుంచి మధ్యాహ్నం12.30గంటల వరకు, మధ్యాహ్నం 2.30గంటల నుంచి 5.00గంటల వరకు రెండు సెషన్స్‌లలో పరీక్షల నిర్వహణ ఉంటుందని అన్నారు. నేటి నుంచి అభ్యర్థులు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ వెబ్‌సైట్ నుంచి హాల్ టిక్కెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలని, హాల్ టికెట్‌పైన ఉన్న సూచనలు తూచ తప్పకుండా పాటించాలని కలెక్టర్ సూచించారు. పరీక్ష



కేంద్రాల వద్ద అవసరమైన భద్రతా చర్యలు, పరీక్షా కేంద్రాల వద్ద అభ్యర్థుల తనిఖీ పకడ్బందీగా జరగాలని,పరీక్ష నిర్వహణ సమయంలో ఎటువంటి విద్యుత్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని, పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన ప్రథమ చికిత్స కిట్లతో వైద్య బృందాలు నియమించాలని పరీక్షకు సమయానికి చేరుకునేలా ప్రత్యేకంగా ఆర్టీసి బస్సులు నడిచేలా చూసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద అభ్యర్థులకు బయో మెట్రిక్ విధానం ద్వారా హాజరు నమోదు చేయడం జరుగుతుందని బయోమెట్రిక్ హాజరు నమోదు కాకుండా అభ్యర్థులు ఎవరు పరీక్ష కేంద్రాన్ని విడిచి పెట్టవద్దని, బయోమెట్రిక్ నమోదు కావడం కోసం అభ్యర్థులు చేతులపై ఎటువంటి మెహందీ, టాటూలు,ఇంకులు ధరించవద్దని అన్నారు. ఉదయం 8.30 గంటల నుండి 9.30గంటల వరకు, మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 2.00గంటల వరకు పరీక్ష కేంద్రాల్లోకి అభ్యర్థులను అనుమతించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పరీక్షా కేంద్రాల గేటు ఉదయం 9.30 గంటలకు మధ్యాహ్నం 2.00గంటలకు మూసివేయడం జరుగుతుందని గేటు మూసివేసిన తర్వాత ఎవరిని పరీక్ష కేంద్రంలోపలికి అనుమతించరని దీనిని గమనించి అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు హాజరుకావాలని కలెక్టర్ సూచించారు. పరీక్షా కేంద్రాల్లోకి హాజరుకావాలని కలెక్టర్ సూచించారు. పరీక్షా కేంద్రాల్లోకి సెల్‌ఫోన్, టాబ్లెట్, క్యాలిక్యులేటర్,ఇతర గ్యాడ్జెట్స్, రికార్డింగ్ పరికరాలు తీసుకొని రావడానికి అనుమతి లేదని, అభ్యర్థులు కేవలం చెప్పులు మాత్రమే వేసుకోవాలని, షూస్ ధరించడానికి అనుమతి లేదని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి లాకర్లు అందుబాటులో ఉండవని, అభ్యర్థులు తమ వెంట సెల్‌ఫోన్, ఇతర ముఖ్యమైన పరికరాలను తీసుకొని రావద్దని,అభ్యర్థులు పరీక్షకు ఒక రోజు ముందే పరీక్ష కేంద్రాన్ని వెళ్లి చూసుకోవాలని, స్క్రైబ్ కాంపెన్సేటరీ టైం ఆశించే దివ్యాంగ అభ్యర్థులు తమ సదరన్ సర్టిఫికెట్/ అపెండిక్స్ 3లను తీసుకుని వచ్చి పరీక్షా కేంద్రం సూపరింటెండెంట్‌కు పరీక్ష రోజు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ జారీ చేసిన సూచనలు పాటిస్తూ పరీక్షలకు హాజరుకావాలని కలెక్టర్ సూచించారు.

## ఘనంగా యోగా డే వేడుకలు

**సిద్దార్థ యోగ విద్యాలయం ఆధ్వర్యంలో**



ఖమ్మం కల్చరల్, జూన్ 21, ప్రభాతవార్త: అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నగరంలోని టీఎన్జీవోస్ ఫంక్షన్‌హాల్లో సిద్దార్థ యోగ విద్యాలయం ఆధ్వర్యంలో యోగ డే వేడుకను శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యోగా మాస్టర్ కోదండరావు సాధకులచే ఆయుష్ డిపార్ట్‌మెంటు ఏర్పాటు చేసిన కామన్ యోగా ప్రోటోకాల్ సిలబస్‌ను ప్రాక్టీసు చేయించగా అధిక సంఖ్యలో ఆరోగ్యా భిలాషులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఉత్సాహంగా సాధన చేయటం జరిగి ంది. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిద్దార్థ యోగ విద్యాలయం వ్యవస్థాపకులు ఎలివింగ్ చరకగా రాష్ట్రపతి గారిచే అవార్డు పొందిన ప్రముఖ ప్రకృతి వైద్యులు డా.రామచంద్ర మాట్లాడారు. కార్యక్రమంలో యోగా మాస్టర్ కోదండరాం, యోగ సభ్యులు పాల్గొన్నారు.

**వికాస తరంగిణి ఆధ్వర్యంలో**

శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి మంగళాశాసనములతో వికాస తరంగిణి ఖమ్మం వారి ఆధ్వర్యంలో అంత ర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను కమాన్ బజార్ పుల్ల ఖండం టవర్స్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి ఖమ్మం జిల్లా అధ్యక్షులు పోలా శ్రీనివాసరావు, యోగా అభ్యాసకులు పాల్గొన్నారు.

**రెడ్‌క్రాస్ సొసైటీలో**

ఖమ్మం జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కార్యాలయం నందు 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ డా.వెలిగేటి చంద్రమోహన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటి సభ్యులు సాధినేని జనార్ధనరావు, వైస్ చైర్మన్ రవీందర్‌రావు, సెక్ర టరీ సూర్యప్రకాశరావు, కోశాధికారి గోవర్ధనరావు, జిల్లా వెంకటేశ్వర్లు, కొత్త సత్యనార యణరెడ్డి, కేదాసు నరసయ్య, శ్రీహరి, రాఘవయ్య,ఇతర కమిటి సభ్యులు బ్రహ్మకు మారీలు, సాధినేని వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎంను కలిసిన బిల్ కలెక్టర్లు

**తమను ఆదుకోవాలంటూ వినతి**

ఖమ్మం కార్పొరేషన్, జూన్ 21, ప్రభాతవార్త:



విద్యుత్ బిల్లులు వసూలు చేసే బిల్ కలెక్టర్లు గురువారం డిప్యూటీ సీఎం విద్యుత్,ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కను శుక్రవారం కలిసి తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 70మందికి పైగా ఉన్న బిల్ కలెక్టర్లతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 600 మంది బిల్ కలెక్టర్లు పనిచేస్తున్నారని ఆయనకు వివరించారు. వారికి గృహజ్యోతి పథకం వచ్చిన తర్వాత పీస్ రేటు తగ్గిపోవడంతో నెలకు రెండు మూడు వేలు కూడా ఆదాయం రావడం లేదని వారు వాపోయారు. ఒక రిసిప్ట్ తెంచితే రెండు రూపాయలు చొప్పున తమకు ఆ సంస్థ చెల్లిస్తుందని ఉచిత కరెంటు వచ్చిన తర్వాత గ్రామాల్లో డబ్బులు చెల్లించి రిసిప్ట్ తీసుకునే వారి శాతం గణనీయంగా తగ్గిపోవడంతో తమకు వచ్చే ఆదాయం పూర్తిగా పడిపోయిందని తమ ఇల్లు గడవడం కష్టంగా మారిందని వారు డిప్యూటీ సీఎంకు వివరించారు. వారిలో దశాబ్దాలుగా పనిచేస్తున్న బిల్ కలెక్టర్లు ఉన్నారని తమను అర్హిజన్లుగా గుర్తించి న్యాయం చేయాలని వారు కోరారు. ఈ అంశంపై సానుకూలంగా స్పందించిన డిప్యూటీ సీఎం ఏమి చేయాలో ఎలా న్యాయం చేయాలో ఆలోచిస్తామని తప్పనిసరిగా న్యాయం చేస్తామని వారికి హామీ ఇచ్చినట్లు బిల్ కలెక్టర్ల సంఘం నాయకులు తెలిపారు. ఆయనను కలిసిన వారిలో సంఘం నాయకులు బోడపట్ల కృష్ణయ్య, కొలగాని రమేష్, సత్యనారాయణ, హరికృష్ణ, రహీం, నరేష్, జగన్, జాని, సాయిదినేష్, కన్నయ్య,సాగర్ ఉన్నారు.

## విజయవంతంగా ముగిసిన టియుడబ్ల్యూజే రాష్ట్ర మహాసభలు

**రాంనారాయణను వరించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవి**

**రాష్ట్ర కార్యవర్గ సభ్యుడుగా వేణుగోపాల్**

ఖమ్మం, ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి: టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవి ఖమ్మం జిల్లాకు చెందిన జర్నలిస్టు ఉద్యమ నాయకుడు కే.రాంనారాయణను వరించి రాష్ట్ర అధ్యక్షుడిగా కె.విరాహత్ అలీ అంతకుముందే ఎన్నిక కాగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా మృదు స్వభావి సీనియర్ జర్నలిస్టు మాటేటి వేణుగోపాల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర మహాసభలను మీడియా అకాడమీ చైర్మన్ ఐజేయు జాతీయ అధ్యక్షులు కె.శ్రీనివాసరెడ్డి రెండు రోజుల పాటు అంతా తానై నడిపించారు. సుదీర్ఘ అనుభవం కలిగి జర్నలిస్టు ఉద్యమ నిర్మాతగా జాతీయ స్థాయిలో గొప్ప పేరున్న శ్రీనివాసరెడ్డి జర్నలిస్టులు నిర్వహించాల్సిన పాత్ర ఎదుర్కొంటున్న సమస్యలపై చేసిన సుదీర్ఘ





ప్రసంగం జర్నలిస్టులకు ఆకట్టుకుంది. దే సందర్భంలో వేదికపై ఉన్నటువంటి మంత్రులకు కూడా అనేక సూచనలు ఆయన చేశారు. మహాసభలు తొలిరోజు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించి ముఖ్యఅతిథిగా ప్రసంగించగా, రెండవ రోజు సభకు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అతిథిగా హాజరై ప్రసంగించారు. రెండవ రోజు సాయంత్రం ముగింపు సభకు రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరై నూతన కార్యవర్గాన్ని అభినందించడంతోపాటు సభ నిర్వహణకు పాటుపడిన వారిని కమిటి సూచన మేరకు ఘనంగా సన్మానించారు.

– మహాసభలు

ఖమ్మంలో ఈనెల 18,19,20 తేదిలలో కామ్రేడ్ అమర్నాధ్ ప్రాంగణం ఉషాహరి కన్వెన్షన్ హాల్లో జరిగిన విషయం విధితమే. ప్రతిష్టాత్మకంగా జరిగిన ఈ మహాసభల్లో వివిధ రాష్ట్రాలకు చెందిన 83 జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, ఢిల్లీ పంజాబ్ తదితర రాష్ట్రాల నుంచి జాతీయ నాయకులు హాజరయ్యారు. 300 మందికి పైగా ప్రతినిధులతో సభలు ఉత్సాహంగా జరిగాయి. సభలు రాష్ట్ర నాయకులు నగునూరు శేఖర్ అధ్యక్షతన జరిగాయి. ఈ సభల్లో ఉద్యోగ భద్రత, కనీస వేతనం, సంక్షేమం, అక్రిడేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు, హెల్త్‌కార్డులు తదితర అంశాలు చర్చించి పలు డిమాండ్లతో 10 తీర్మానాలను ఆమోదించారు. సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాంనారాయణ నేతృత్వంలో డాక్టర్ కూరపాటి ప్రదీప్‌కుమార్ అధ్యక్షతన 36 సభ్యులతో ఏర్పడిన ఆహ్వాన సంఘం 8 సబ్ కమిటీ సభ్యులు సమిష్టి కృషితో సభలను గొప్పగా నిర్వహించారని ప్రతినిధులచే ప్రశంసలు పొందింది. జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ఖమ్మం నియోజకవర్గ యూనియన్, టియుడబ్ల్యూజే వైరా యూనియన్లు మహాసభలకు పూర్తి స్థాయిలో సహకరించాయి. ప్రధాన కార్యదర్శితో పాటు ముగ్గురు ఉపాధ్యక్షులను మహాసభల్లో ఎన్నుకున్నారు.

# ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు

**కొత్తగూడెం సింగరేణి, ప్రభాతవార్త:** మానసిక, శారీరక ఆరోగ్యాన్ని పెంపొందించడంతో యోగా సహాయపడుతుందని సింగరేణి జీఎం పర్సనల్, వెల్ఫేర్, ఆర్అండ్‌పీబీఆర్.దీక్షితులు అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ పదవ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి ప్రధాన కార్యాలయంలో వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు సామూహికంగా యోగాసనాలను సాధన వేశారు. ఈ సందర్భంగా జీఎం దీక్షితులు మాట్లాడుతు





సంస్థలో గత పదేళ్లుగా యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని, యోగా కల్చర్‌ను ప్రోత్సహించడానికి ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించామన్నారు. దైనందిన జీవితంలో యోగాను భాగంగా చేసుకుంటే సామర్థ్యాలు మెరుగువుతాయని, బీపీ, మధుమేహం వంటివి నియంత్రణలో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం (ఏఐటీయూసీ) బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌వీ.రమణ, ప్రాతినిధ్య సంఘం కార్పొరేట్ ఉపాధ్యక్షుడు పీతాంబరం, సీఎంఒఏఐ కార్పొరేట్ ప్రెసిడెంట్ విజయభాస్కర్‌రెడ్డి, ఏజీఎం పర్సనల్ కె.శ్రీనివాసరావు, కమ్యూనికేషన్ అధికారి శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

– కొత్తగూడెంలోని కేసీవోఏ క్లబ్‌లో లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సామూహిక యోగాసనాలను సాధన చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా క్లబ్ అధ్యక్షురాలు డి.హరిణి



సత్యనారాయణ రావు, కళ్యాణి శ్రీనివాస్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## శ్రీతేజను అభినందించిన జిల్లా కలెక్టర్



**కొత్తగూడెం స్పోర్ట్స్, జూన్ 21 - ప్రభాతవార్త:** ఈ నెల 15 నుంచి 17వ తేదీ వరకు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బిలాస్పూర్‌లో జరిగిన జాతీయ యూత్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో కరకగూడెం మండలం కొత్తగూడెంకు చెందిన తోలెం శ్రీతేజ హెప్టాత్లోన్ ఈవెంట్‌లో తెలంగాణ రాష్ట్రం తరపున పాల్గొన్నాడు. 4136 పాయింట్లు సాధించి సాధించి జాతీయ స్థాయిలో తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. కాంస్యపతకాన్ని అందుకున్నాడు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అథ్లెటిక్స్ అసోసియేసన్ జిల్లా జనరల్ సెక్రటరీ మహిధర్, జిల్లా యువజన క్రీడల అధికారి సంజీవరావు, కోచ్ నాగేందర్‌లు పాల్గొన్నారు.

## కొత్తగూడెంలో 'మిట్టపల్లి' డాన్స్ ఆడిషన్స్ సందడి

**కొత్తగూడెం టౌన్, జూన్ 21 - ప్రభాతవార్త:** తెలంగాణ ప్రముఖ గాయుడు, గేయ రచయిత మిట్టపల్లి సురేందర్



శనివారం కొత్తగూడెం చేరుకున్నారు. ఆయన సింగరేణిపై రచించి రూపొందిస్తున్న పాటకు వీడియో చిత్రీకరణ నిమిత్తం కొత్తగూడెం పద్మశాలి భవన్‌లో నిర్వహించిన డాన్స్ ఆడిషన్స్‌కు ఆయన హాజరయ్యారు. ఈ ఆడిషన్స్‌కు విశేష స్పందన లభించింది. కొత్తగూడెం పరిసర ప్రాంతాల నుంచి యువతీ, యువకులు వచ్చి ఆడిషన్స్‌లో తమ ప్రతిభ కనపర్చారు. అనంతరం కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఆయన అనుభూతులను పంచుకన్నారు. సింగరేణియుల సంస్కృతి, సంప్రదాయాలను వెలికి తీస్తూ ఈ ప్రాంత వాసులు కనపిచే స్నేహం ప్రేమాభిమానాలు పొందుపరుస్తూ చిత్రీకరణ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కొరియోగ్రాఫర్లు హనుమాండ్ల మధు, రామకృష్ణ సంతోష్, ఆడిషన్స్ ఆర్గనైజర్ గాజుల శ్రీనివాసరావు, మ ఇట్టపల్లి స్టూడియో సీఈవో పుల్ల సతీష్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## యోగా చేయడం ఆరోగ్యానికి మంచిది



**జూలూరుపాడు, జూన్ 21 - ప్రభాతవార్త:** ప్రపంచ యోగా దినోత్సవాన్ని శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో యోగాసనాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీవో తులసీరాం, హెచ్ఎం లక్ష్మీనరసయ్యలు పాల్గొని యోగాసనాలు, వాటి వల్ల కలియో ప్రయోజనాలను వివరించారు. ప్రతీ రోజు క్రమం తప్పకుండా యోగా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వరుణుడు కరుణించాలంటూ గుండెపుడిలో జలాభిషేకం



**జూలూరుపాడు, జూన్ 21 - ప్రభాతవార్త:** మండల పరిధిలోని గుండెపుడి గ్రామంలో శుక్రవారం గ్రామస్తులు ముత్యాలమ్మ తల్లికి, నాభిశిలకు జలాభిషేకం చేశారు. గత పది రోజులుగా వర్షాలు లేకపోవడంతో విత్తనాలు నాటిన రైతులు వరుణుడి కరుణ కోసం ఎదురుచూస్తున్నారు. వర్షాలు సకాలంలో కురవాలని వ.ఆడి పంటలు చల్లగా ఉండాలని, నాభిశిల గ్రామ దేవతలకు నూటొక్క బిందెలతో జలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో గాదె కృష్ణయ్య, వెంకటయ్య, తూము కృష్ణయ్య, కల్యాణపు నరేష్, కంచర్ల హరీష్, గోగుల వెంకటేశ్వర్లు, దుద్దుకూరి నరేష్, గోపాలకృష్ణ, పోనుగుబాటి సుధీర్, పూనాటి నరసింహారావులు పాల్గొన్నారు.

## రైలు ప్రమాదంలో వ్యక్తి మృతి

**కొత్తగూడెం క్రైం, ప్రభాతవార్త:** ప్రమాదశాత్తు కొత్తగూడెం రైల్వే స్టేషన్‌లో ప్లాట్‌ఫారంపై నీళ్లు నిల్వ ఉండటంతో రైలు ఎక్కబోతు కాలుజారి రైతు కింద పడిన సంఘటనలో ఓ వ్యక్తి శుక్రవారం ఉదయం దుర్మరణం పాలయ్యాడు. హౌసింగ్‌బోర్డు కాలనీకి చెందిన మేదర మహ్మద్ శుక్రవారం ఉదయం ఐదు గంటలకు హైదరబాద్‌కు వెళ్లేందుకు రైల్వే స్టేషన్‌లో కాకతీయ ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కేందుకు వెవెళ్లాడు. రైలు కదులుతుండగా ఎక్కేందుకు ప్రయత్నించాడు.ప్లాట్‌ఫారంపై ఉన్న నీటిలో అతని అడుగు పడటంతో కాలుజారి ప్లాట్‌ఫారంకు, రైలుకు మధ్యలో పడిపోయాడు. దీంతో తీవ్ర గాయాల పాలైన మహ్మద్‌ను వెంటనే గమనించిన రైల్వే పోలీసులు వెంటనే బయటికి తీసి వైద్య చికిత్సల కోసం ఏరియా ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మహ్మద్ మృతి చెందాడు.

# నేరాలు-దారుణాలు

## సొసైటీ ఎన్నికలకు ప్రచారం



**కొత్తగూడెం, జూన్ 21 - ప్రభాతవార్త:** సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని వర్క్‌షాప్‌లో బుధవారం క్రెడిట్ సొసైటీ ఎలక్షన్స్ నిర్వహించనున్న సందర్భంగా వర్క్‌షాప్‌లో సొసైటీ డైరెక్టర్ ఏడు స్థానాలకు పోటీ చేస్తున్నారు. అందులో భాగంగా మహిళా రిజర్వేషన్ ఒకటి, ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్ ఒకటి, జనరల్ కేటగిరిలో ఐదు మొత్తం ఏడుగురు డైరెక్టర్లు, ఐఎన్‌టీయూసీ ప్యానెల్ ద్వారా ఏడుగురు పోటీ చేస్తున్నారు. మహిళా కేటగిరిలో ఐఎన్‌టీయూసీ నుంచి పద్మావతి పంప్ ఆపరేటర్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. మిగతా ఎస్సీ,ఎస్టీ, జనరల్ కేటగిరి స్థానాలకు బుధవారం ఎన్నికలు జరగనున్నాయి. ఇందులో భాగంగా ఐఎన్‌టీయసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ పాల్గొని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఎండీ సత్తార్‌పాషా, వై.రవి, నాగమోహన్, రమేష్‌బాబు, భానుచందర్, యాకుబుద్దీన్, బీఎంఎస్ నాయకులు టీఎస్ పవన్‌కుమార్, కాసర్ల మోహన్, లిక్కి చంద్రశేఖర్, కిరణ్‌కుమార్, తిరుపతి, సుందర్‌రాజు, దేవేందర్, సత్యనారాయణ, నరసింమారావు, రమేష్, మహేష్, గుగ్గిళ్ల శ్రీనివాస్, కొప్పుల కుమార్, జడల చంద్రశేఖర్, నగేష్, ప్రవీణ్‌కుమార్, రాంధాని, సారా సమ్మయ్య, కనకయ్య, శంకర్, రమేష్‌లు పాల్గొన్నారు.

## కోల్ టెస్టింగ్ ల్యాబ్‌లో ఆలయ నిర్మాణానికి భూమిపూజ



**రుద్రంపూర్, జూన్ 21 - ప్రభాతవార్త:** సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని కోల్ టెస్టింగ్ ల్యాబ్ పక్కన కొత్తగా నిర్మాణం అవుతున్న ఏరియా వర్క్‌షాప్ ఆవరణలో కొత్తగా అమ్మవారి గుడి నిర్మాణం కోసం కేటాయించిన స్థలంలో వర్క్‌షాప్ హెచ్‌వోడీ టి.శ్రీకాంత్ ఆధ్వర్యంలో పూజారి, వర్క్‌షాప్ గుడి మెంబర్లు స్థలాన్ని పర్యవేక్షించారు. పూజారి సమక్షంలో ముగ్గుపోయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, సత్తార్‌పాషా, ఏఐటీయూసీ నుంచి మధుకృష్ణ, బీఎంఎస్ నాయకులు రామచంద్రారావు, అశోక్, సంఘవీర ఐమంత్స్, గుడికమిటీ మెంబర్లు ఈశ్వరరావు, పద్మావతి, గోపాల్, మహేశ్వరరావు, జడల చంద్రశేఖర్, మనోజ్, కొలువురు శ్రీనివాసరావు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## జీఎం కార్యాలయంలో యోగా దినోత్సవం



**రుద్రంపూర్, జూన్ 21 - ప్రభాతవార్త:** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జీఎం కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఏరియా జీఎం శాలెంరాజు పాల్గొని ఉద్యోగులతో యోగాసనాలు చేయించారు. ఉద్యోగులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. మన దైనందిన జీవితంలో యోగా ఒక భాగంగా చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వోటు జీఎం కోటిరెడ్డి, ఏజీఎం సివిల్ రామకృష్ణ, డీజీఎం పర్సనల్ శివకేశవరావు, డీజీఎం యోహాన్, ఐటీ మేనేజర్ శేషశ్రీ తదితరులు పాల్గొన్నారు.




# కల్పవృక్ష నారసింహుని సన్నిధికి పోటెత్తిన రైతులు

-అంగరంగ వైభవంగా

రైతు పూజోత్సవ వేడుకలు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలంలోని కోరిన కోర్కెలు తీర్చే కల్పవృక్ష నారసింహా సాలగ్రామ దివ్యసన్నిధిలో జేష్ఠ పౌర్ణమిని పురస్కరించుకుని వివిధ పుణ్యక్షేత్రాల నుంచి తెచ్చిన మట్టికి ప్రత్యేక పూజలు చేసి ఆ మట్టిని రైతులకు అందజేయడం జరిగింది. రైతు బాగుంటేనే లోకం బాగుంటుందని భూ వరాహ హోమం నిర్వహించి ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చిన రైతులకు మృతిక ప్రసాదాన్ని అలాగే విజయోత్సవ కంకణాన్ని ఆశ్రమ నిర్వహకులు డా.కృష్ణచైతన్య స్వామి ఆధ్వర్యంలో రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా చైతన్యస్వామి మాట్లాడుతూ ..



సకల మానవాళికి అన్నం పెట్టే రైతన్న ఒక వైపు కాలం కలిసి రాక వర్షాలు అదునుకు సకాలంలో లేక ప్రాణాలు తీసుకుంటుంటే మరో వైపు మనం సృష్టించే కల్తీ విత్తనాలు, మందులతో పంట దిగుబడి రాక ఆ మందునే త్రాగి ప్రాణాలు తీసుకుంటున్నారని, ఎంతో మంది రైతులు ఆలి పుస్తెలు అమ్మి, అప్పులు కట్టి అవమాన భారంతో కన్నుమూస్తున్నా పట్టించుకునే వారే కరువయ్యారని, రైతులపై సవతి తల్లి ప్రేమ భవిష్యత్ తరాలకు ఎంతో ప్రమాదమని అన్నారు. రాను రాను పంటలు పండించే వారు తగ్గి తినే వారు పెరిగే అవకాశం ఉన్నదని, అలాగే జరిగితే భవిష్యత్తులో వ్యవసాయ రంగంలో రైతు అనే వాడే ఉండడని, కరువు పెరుగుతుందని, అందుకే దేశం బాగుండాలంటే రైతులను ప్రోత్సహించాలని, సమాజంలో ప్రతి రైతుకు గౌరవం ఇవ్వాలని అన్నారు. ఈ మృతికా ప్రసాదం తీసుకుంటే సమృద్ధిగా పంటలుపండుతాయని, ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి వందల మంది రైతులు కాలినడకన రావడం జరిగిందని సఅన్నారు. నేటి నుంచి మూడు రోజుల పాటు ఈ మృత్తికా ప్రసాదాన్ని అందిస్తామని, కల్పవృక్ష నారసింహుని సన్నిధిలో సుమారు లక్ష మంది రైతులకు అందించడానికి సరిపడా ఈ దివ్యప్రసాదం ఉంటుందని అన్నారు.

## ఆచార్య కొత్తపల్లి జయశంకర్‌కు ఘననివాళి

సారపాక, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండలం సారపాక ప్రధాన కూడలి వద్ద శుక్రవారం ఆచార్య కొత్తపల్లి జయశంకర్ వర్ధంతిని పురస్కరించుకుని బీఆర్ఎస్ నాయకులు ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. తన జీవితాంతం తెలంగాణ ఉద్యమ భావజాల వ్యాప్తి కోసం కృషి చేసిన ఘనతీయుడు జయశంకర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల కార్యనిర్వహణ అధ్యక్షుడు జలగం జగదీష్, సారపాక పట్టణ అధ్యక్షుడు కొనకంచి శ్రీనివాస్, మండల నాయకులు చుక్కపల్లి బాలాజీ, బిట్ర సాయిబాబా, బీఆర్‌టీయూ యూనియన్ అధ్యక్షులు సానికొమ్ము శంకర్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు సోము లక్ష్మీ చైతన్యరెడ్డి, భూక్య క్రిష్ణ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు వలదాసు సాలయ్య, బీసీ సంఘం నాయకులు బెజ్జంకి కనకాచారి, కనుకు వెంకటేశ్వర్లు, చట్టి ఆంజనేయులు, దాసరి మోహన్‌రావు, అరుణ్ ప్రసాద్, సూదిపాక ఈశ్వర్, బొంతపల్లి రాము, సతీష్, రాజు, కోటమర్తి వెంకటేశ్వర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 11వ సారి రక్తదానం చేసిన రంజిత్‌నాయక్

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణానికి చెందిన 69 సంవత్సరాల వయస్సు గల శంకరాచారి అనే వృద్ధుడు దేవరాజు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా శస్త్ర చికిత్స నిమిత్తం సరిపడినంత రక్తం లేకపోవడంతో అత్యవసరంగా రక్తం ఎక్కించాలని వృద్ధుడి కుటుంబసభ్యులకు వైద్యులు తెలపడంతో సమాచారం అందుకున్న పాత్రికేయుడు, చేతన మీ సేవా నిర్వహకుడు రంజిత్ నాయక్ స్పందించారు. వెంటనే ఓ పాజిటివ్ రక్తంను దానం చేసి దాతృత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా రక్తదాత రంజిత్‌నాయక్‌ను వైద్యుడు డా.దేవరాజు, వృద్ధుడి బంధువులు ధన్యవాదాలు తెలిపారు. రంజిత్ అడగానే స్పందించి రక్తదానం చేయడం ఇది 11వ సారి అని కొనియాడారు.

## భద్రాద్రి రామయ్య సేవలో వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం నుంచి జిల్లా కలెక్టర్‌గా పదోన్నతిపై బదిలీ అయిన ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రస్తుతం వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కుటుంబ సభ్యులతో కలిసి శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్నారు. శుక్రవారం స్వామి వారి దర్శనానికి వచ్చిన వికారాబాద్ జిల్లా కలెక్టర్ కుటుంబసభ్యులకు దేవస్థానం పర్యవేక్షకుడు సాయిబాబా, అర్చకస్వాములు మేళతాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా బలిపీఠం వద్ద పూజలు జరిపిన అనంతరం గర్భగుడిలో ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం శ్రీలక్ష్మీతాయారు అమ్మవారిని, శ్రీఆంజనేయస్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం అర్చకస్వాములు స్వామి వారి విశిష్టతను తెలిపి స్వామి వారి పట్టువస్త్రాలు, తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు పలికారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈఈ వేగ్నేశ రవీంద్రరాజు, అర్చకస్వాములు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ శాఖలో బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు బదిలీలు,పదోన్నతులు చేపట్టాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పీ.రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని నారాయణరావుపేట ఆశ్రమ పాఠశాలలో భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బీ.రాజు మాట్లాడుతూ .. 2011 డిశంబర్‌లో, 2013 ఆగష్టు నెలలో నియమించిన టీచర్లు, గెజిటెడ్ హెడ్మాష్టర్లు గత 13 సంవత్సరాలుగా ట్రాన్సర్లు, ప్రమోషన్లు లేకుండా ఒకే చోట సుదీర్ఘంగా పనిచేస్తూ మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, బదిలీల కోసం ఎదురు చూసి నిరుత్సాహ పడుతున్నారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ప్రమోషన్లు, బదిలీలను చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే దుమ్ముగూడెం మండలంలోని మంగువాయిబాడువా, ఆర్లగూడెం, కొత్తపల్లి ఆశ్రమ పాఠశాలల్లో భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు.

## సారపాక సెక్షన్‌లో 18 ట్రాన్స్ ఫార్మా ఏర్పాటు

సారపాక ప్రభాతవార్త:

రోజు రోజుకు విద్యుత్ వినియోగం పెరగడం దానితో లో ఓల్టేజ్ సమస్య తీవ్రంగా ఉండటంతో ఇన్నాళ్ళకు విద్యుత్ అధికారులు నూతనంగా 18 విద్యుత్ నియంత్రికలు బుధవారం సారపాక, నాగినేనిప్రోలు రెడ్డిపాలెంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఎస్ఈ బికంసింగ్ డివిజనల్ ఇంజనీర్ జీవన్ కుమార్, ఏడీఈ వేణు, ఏఈ జీ.ఉపేందర్, సిబ్బంది సీనియర్ లైన్ ఇన్‌స్పెక్టర్ ఐ.కోటేశ్వరరావు, లైన్ ఇన్‌స్పెక్టర్ భూక్య శంకర్ నాయక్, లైన్మన్ వెంకటరావు, జేఎల్ఎం ప్రసాద్, శ్రీనివాస్, సహాయకులు రెడ్డిపోగు రవి, హనుమంతు సిబ్బంది పాల్గొన్నారు.

-త్వరలోనే మరిన్ని ట్రాన్స్ఫార్మర్స్: ఏఈ ఉపేందర్

గాంధీనగర్, బస్వప్పక్యాంపు, రాజీవ్ నగర్, భాస్కర్ నగర్‌లలో ఓల్టేజ్ సమస్యపై జిల్లా అధికారుల దృష్టికి గతంలో తీసుకెళ్లడం జరిగిందని, త్వరలోనే సారపాక సెక్షన్ పరిధిలోని ప్రతీ గ్రామంలో లో ఓల్టేజ్ సమస్య లేకుండా చేస్తాం.



## నాటుసారా తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలోని నర్సాపురం గ్రామం వద్ద నాటుసారా విక్రయం కొరకు అక్రమంగా నాటుసారా తరలిస్తున్న వ్యక్తిపై దుమ్ముగూడెం పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. నాటుసారా విక్రయం కోసం నర్సాపురం గ్రామం వద్ద ఒక వ్యక్తి సుమారు 100 నాటుసారా ప్యాకెట్లను తీసుకురాగా .. గ్రామంలోని మహిళలు ఆ వ్యక్తిని అడ్డుకున్నారు. నాటుసారా ప్యాకెట్లను వదిలి నందితుడు పరారు అవ్వగా వదిలివెళ్ళిన నాటుసారా ప్యాకెట్లను నర్సాపురం గ్రామానికి చెందిన మహిళలు దుమ్ముగూడెం పోలీసులకు అప్పగించారు. దీంతో అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం విజయవంతం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఆయుర్వేద వైద్యుడు భద్రాచలం నందు వైద్యాధికారి డా.జీజుల రాకేష్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. మోగాను రోజువారీ దినచర్యలో భాగం చేసుకోవడం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. ముఖ్య అతిథిగా ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ఆర్ఎంఓ డా.రాజశేఖర్‌రెడ్డి హాజరై యోగా ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ వైద్యాధికారులు, సిబ్బంది, ఏరియా, హస్పిటల్ నర్సింగ్ స్టూడెంట్ పాల్గొని ఈ యొక్క కార్యక్రమంలో విజయవంతం చేశారు.

## చర్ల డీలర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

చర్ల ప్రభాతవార్త:

చర్ల మండల కేంద్రంలోని రైతు వేదికలో పురుగు మందులు, విత్తనాలు, ఎరువులు డీలర్స్ ఫర్టిలైజర్ అసోసియేషన్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ముందుగా అసోసియేషన్ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా బోర అప్పారావును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కార్యదర్శిగా నవీన్, ట్రెజరర్‌గా తాడి భరత్ రెడ్డి, సహాయదారులుగా ఎడారి గణపతి, రామకృష్ణ, భద్రంలను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం అధ్యక్షులు బోర అప్పారావు మాట్లాడుతూ.. సభ్యులు అందరూ కలిసి కట్టుగా ఉండాలని, ఏ ఒక్క షాప్‌లో కూడా నకిలీ విత్తనాలు అమ్మకాలు జరుపవద్దని, అలాంటి వారిని సభ్యులు అందరూ వ్యతిరేకించాలని, ఎవరైనా దొంగచాటుగా నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే వెంటనే సభ్యత్వం రద్దు చేసి, చట్ట పరమైన చర్యలు జరిపే విధంగా అధికారులకు సహకరిస్తామని తెలియజేశారు. ఈ సమావేశంలో చర్ల మండల ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్, విత్తనాలు షాప్ యజమానులు అందరూ పాల్గొన్నారు.



## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం





*మధిరరూరల్, జూన్ 21, (ప్రభాతవార్త):* అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను శుక్రవారం శ్రీవాసవీ ఆర్యవైశ్య కల్యాణమండపం నందు ఘనంగా నిర్వహించారు. యోగా గురువు నాళ్ల శ్రీనివాసరావును పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. యోగా గురువు శ్రీనివాసరావు మాట్లాడుతూ మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని ప్రతిరోజూ నిత్యవసరంగా ఒక గంటపాటు ఏదో ఒక వ్యాయామం చేయాలని, ఇప్పటి కంప్యూటర్ కాలంలో ప్రతి మనిషి కూడా బిజీబిజీగా ఉండటంతో మనశ్శాంతి లేకుండా ఒత్తిడికి లోనై అనేక రకాల జబ్బులకు లోనవుతున్నారన్నారు. జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు వనమా వేణుగోపాలరావు, బిజేపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఏలూరు నాగేశ్వరరావు, యోగా సాధకులు మండదపు రామారావు, మండదపు నాగేశ్వరమ్మ, లింగంపల్లి అప్పారావు, స్వర్ణం శ్రీనివాసరావు, తిరుపతి, వెంకట్రావ్, శ్రీనివాసరెడ్డి, కల్పన, జ్యోతి, హైందవ, ధనూషా, రాజ్యలక్ష్మీ, అరుణ, సత్యనారాయణ, వైద్య సిబ్బంది భాస్కర్‌రావు, లంకా కొండయ్య, వేముల ఆంజనేయులు, డాక్టర్ పృథ్వీరాజ్‌నాయక్, రాజు, శ్రీనివాసరావు, జీవన కృష్ణ పాల్గొన్నారు. అలాగే మధిర ఎల్ఐసీ బ్రాంచ్ వారి ఆధ్వర్యంలో కూడా యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. యోగా గురూజీ నాళ్ల శ్రీనివాసరావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసీ బ్రాంచ్ మేనేజర్ గద్దం శ్రీనివాసరావు, అసిస్టెంట్ మేనేజర్ చోడిశెట్టి కిషోర్‌కుమార్, తీర్థాల నగేష్‌కుమార్ పాల్గొన్నారు. అదేవిధంగా మడుపల్లి, మాటూరు హైస్కూళ్లలో కూడా యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో యోగా గురూజీ నాళ్ల శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు తోట నర్సింహరావు, చెరుపల్లి శ్రీహరి, ఉపాధ్యాయులు విద్యార్థులచేత యోగాసనాలు వేయించారు. అలాగే మధిరలోని శ్రీచైతన్య పాఠశాలలో కూడా యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులచేత యోగాసనాలు వేయించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఏ.భారతి, కోఆర్డినేటర్ కృష్ణారావు, డీన్ ప్రసాద్, తిరుపతిరావు, మల్లెంపాటి శ్రీవిద్య, మల్లెంపాటి శ్రీధర్ పాల్గొన్నారు. వాకర్స్‌క్లబ్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. వాకర్స్ యోగాసనాలు వేసి అలరించారు.

## జేవీఆర్ కళాశాలలో యోగా



*సత్తుపల్లి, జూన్ 21, (ప్రభాతవార్త):* ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా సత్తుపల్లి జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డా. కె. విజయ్ కుమార్ అధ్యక్షతన యోగా దినోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్, ఎన్‌సిసి స్పోర్ట్స్ అండ్ గేమ్స్, భాగ్య హెల్త్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. నిత్య జీవితంలో యోగా ప్రాముఖ్యత పై వ్యాస రచనలు మరియు క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ వీరన్న, ఐక్యూఏసి కో ఆర్డినేటర్ రామచంద్రరావు, ఎన్ఎస్ఎస్ పీవోలు డా. ఎం. మాధవి, శ్రీనివాస్ సరేన్, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ కన్వీనర్ బంగారి, రాంబాబు, సారంగపాణి, పీర్‌సాహెబ్, మధు, సుభాషిణి, రాజ్యలక్ష్మీ, విజయలక్ష్మీ, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యావ్యవస్థలో తొలగిన అతిపెద్ద వివక్ష

*బోనకల్, జూన్ 21, (ప్రభాతవార్త):* రాష్ట్రంలో ఉన్నత పాఠశాలల్లో భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులను అప్‌గ్రేడ్ చేసి ప్రమోషన్స్ ద్వారా భర్తీ చేయడంతో పాఠశాల విద్యా వ్యవస్థలో కొనసాగుతున్న అతిపెద్ద వివక్ష తొలగిపోయినట్టు అయిందని టిఎస్ యుటిఎఫ్ హర్షం వ్యక్తం చేసింది. ఇంకా మిగిలిపోయిన పండిట్, వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులను కూడా అప్‌గ్రేడ్ చేయాలని, ఇకపై స్కూల్ అసిస్టెంట్ భాషలు, వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులు మొత్తం అర్హత గల ఎస్జీటిల ద్వారానే భర్తీ చేసే విధంగా సర్వీస్ రూల్స్ సవరించాలని కోరుతుంది. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు అవసరమైన నదుపాయాలు కల్పించడంతో పాటు ప్రజాప్రతినిధులు ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించే పనిలో భాగస్వాములు అయ్యేలా చూడాలని కోరుతున్నారు. జాక్టో నాయకులను ఢిల్లీ తీసుకెళ్లి ఎన్‌సిటిఇ అధికారులతో జరిపిన చర్చలు ఆగకుండా ఉండడానికి ప్రధాన కారణం ఎమ్మెల్సీ నర్సిరెడ్డికి ప్రత్యేకమైన అభినందనలు తెలియజేస్తున్నామని జిల్లా కోశాధికారి వల్లంకొండ రాంబాబు, మండలాధ్యక్షులు భూపతి ప్రీతం, మండల కార్యదర్శి గుగులోత్ రామకృష్ణ, జిల్లా నాయకులు సద్దాబాబు, మండల కమిటీ సభ్యులు పుల్లారావు తెలిపారు.

## బిజెపి విధానాలు ప్రమాదకరం: పొన్నం

*బోనకల్, జూన్ 21, (ప్రభాతవార్త):* బిజెపి మతోన్మాద విధానాలు దేశ ప్రజలకు ఎంతో ప్రమాదకరమని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు హెచ్చరించారు. శుక్రవారం రాజకీయ శిక్షణా తరగతుల్లో వర్తమాన రాజకీయాలు -పరిస్థితులు అనే అంశాన్ని పొన్నం బోధించారు. కమ్యూనిస్టుల బలం ఎన్నికల్లో పెరుగుతూ, తరుగుతూ వస్తుందని, కాని పూర్తిగా కనుమరుగు కాదన్నారు. బిజెపి అనుసరిస్తున్న మతోన్మాద విధానాల వలన దేశ రాజ్యాంగం ప్రమాదంలో పడబోతుందని హెచ్చరించారు. పెట్టుబడి అవసరమైతే యాజమానిని కూడా చంపుతుందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్ అన్నారు. మనిషిని ప్రభావితం చేసేది డబ్బే అన్నారు. శ్రమ చేసే వారికి సంపద దక్కడం లేదన్నారు. ఆర్థిక అసమానతల వల్లే భారత దేశం బాగా వెనకబడి పోయిందన్నారు.

## జయశంకర్ వర్ధంతి వేడుకలు

*మధిరరూరల్, జూన్ 21, (ప్రభాతవార్త):*



తెలంగాణ ఉద్యమ భావజాల వ్యాప్తి కోసం జీవితాంతం కృషిచేసిన మహ నీయుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని జడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజ్ కొనియాడారు. శుక్రవారం మధిరలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జయశంకర్ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మధిర ఏఎంసీ మాజీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, సొసైటీ చైర్మన్ బిక్కి కృష్ణప్రసాద్, నాయకులు అరిగె శ్రీనివాసరావు, బొగ్గుల భాస్కర్‌రెడ్డి, యన్నంశెట్టి అప్పారావు, సయ్యద్ ఇక్బాల్, వంకాయలపాటి నాగేశ్వరరావు, జీవీరెడ్డి, కటికల సత్యనారాయణరెడ్డి, ఉమామహేశ్వర్‌రెడ్డి, జగన్మోహన్‌రావు, ఆళ్ల నాగబాబు, బత్తుల శ్రీనివాసరావు, నాగులవంచ రామారావు, గుగులోతు కృష్ణ పాల్గొన్నారు.

## సింగరేణిలో యోగా దినోత్సవం



*సత్తుపల్లి, జూన్ 21, (ప్రభాతవార్త):* అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని కిష్టారం ఓపెన్ కాస్టు గనిలో శుక్రవారం ఉదయం ఓసీ మేనేజర్ బుడగం రామకృష్ణ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ యోగా వల్ల శారీరక వ్యాయామంతో ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా శ్వాస వ్యాయామంతో కూడుకొని మనుషుల్లో ఉన్నటువంటి ఒత్తిడిని, ఆందోళనను తగ్గిస్తుందని యోగా ప్రాముఖ్యతను తదితర అంశాలను మేనేజర్ బుడగం రామకృష్ణ వివరించారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కీసరి జగదీష్, వెల్ఫర్ మురళీ కృష్ణ సింగరేణి ఉద్యోగస్తులతో యోగా ఆసనాలను వేయించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ మేనేజర్ వి. బాబు, డిప్యూటీ మేనేజర్ గరికపూడి సురేష్, ఇంజనీర్లు వీర్రప్రసాద్, సూర్య ప్రకాష్, జగదీష్, మాధవరావు, ఏఐటియుసి ప్రతినిధి భరణి, ఐఎన్‌టియుసి ప్రతినిధి అవరోజ్, వెల్ఫేర్ అధికారి విష్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## చేతి పంపును ప్రారంభించిన పాస్టర్ విజయభాస్కర్



*చింతకాని, జూన్ 21, (ప్రభాతవార్త):* మండల పరిధిలో అనంతసాగర్ గ్రామంలో ఎస్సీ కాలనీలో గ్రేస్ సర్వీస్ సంస్థ వారు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేతిపంపును మండల ఫెలోషిప్ పాస్టర్ సంఘం మండల అధ్యక్షుడు కె విజయభాస్కర్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గ్రామంలో మంచినీళ్ళు లేక ఇబ్బందులు పడుతున్నటువంటి ప్రజలకు గ్రేస్ సర్వీస్ సంస్థ ద్వారా మాట్లాడి చేతి పంపును వేయించారు. ఎండకాలం ఎంతో మంది ప్రజలు వర్షాలు లేక భూగర్భ జలాలు ఎండిపోయి మంచినీళ్లు లేక అలమటిస్తున్న పరిస్థితుల్లో గ్రేస్ సంస్థ వారిని అడగగా వెంటనే రూ. 50 వేలు విలువచేసి బోరును గ్రామాల్లో ఉచితంగా వేయించారు. వారిక మండల ఫెలోషిప్ తరుపున అనంతసాగర్ ఫెలోషిప్ సంఘం తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ నాగేంద్ర, ఇటుకరాల నాగమణి, తెళ్ళ నాగేశ్వరరావు, వేల్పుల రాజ్‌కుమార్, సంఘ సభ్యులు తదతరులు పాల్గొన్నారు.

## శ్రీ గ్లోబల్ హైస్కూల్‌లో యోగాదినోత్సవం

*చింతకాని,జూన్ 21, (ప్రభాతవార్త ):* చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో శ్రీ గ్లోబల్ హైస్కూల్‌లో శుక్రవారం అంతర్జాతీయ యోగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల చిన్నారులు యోగాసనాలు, సూర్యన మస్కారాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఈ దివాకర్‌రెడ్డి మాట్లాడుతూ.... ప్రపంచానికి మన భారతదేశం యోగాను వరప్రసాదంగా అందించింద న్నారు. శారీరకంగా, మానసికంగా ఒత్తిడి తగ్గించడానికి యోగ ఉపయోగపడుతుందన్నారు. పతంజలి మహర్షి ద్వారా వేల సంవత్సరాలుగా మనదేశంలో యోగా ఆసనాలు, ధ్యానం, ప్రాణాయామం వీటి ద్వారా మనకు సంపూర్ణ ఆరోగ్యం కలుగుతున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR RED HILLS AT HYDERABAD**
**ABR.CF.M/HYD NO. 67 OF 2024**

Between:
**M/s. Margadarsi Chit Fund Private Limited,** Chikkadpally Branch, Represented by its Foreman/Branch Manager.
**...Disputant**
And
**Mr. Vangaveeti Nagender & 5 Others.**
**...Opponents**

To,
1. **Mr. Vangaveeti Nagender** S/o. V. Srinivasa Rao DOB:26/02/1968, Occ: Proprietor, M/s. Sri Datta Filling Station, Franchiser: Essar Oil Ltd. Sy.No. 250/E2/1, Tettelapadu (Vi), Tirumalayapalem (M), Khammam District-507002. R/o. Flat No.T-4, 4th Floor, Raja Sree G.N. Classic Apartments, Burhanpuram, Khammam-507002.
2. **Mr. Puvvalla Nageswara Rao** S/o. P. Venkaiah, DOB: 04/06/1965, Occ: Proprietor, M/s. Sri Sairam Medical and Stores, Shop No.11-2-27, Sri Kavya Hospital, CPM Office Road, Wyra Road, Khammam-507002. R/o. H.No.6-1-464/1 (Old) 15-11-464 (New) Pent HOuse, VDO'S Colony, Khanapuram Haveli, Khammam-507002.
3. **Mr. Inturi Hara Gopal** S/o.I.Narayana, DOB: 13/04/1975, Occ:Proprietor, M/s. Khammam Medical Agencies, D.No.9-2-193 & 194, Gr.Floor, Station Road, Mamillagudem, Khammam 507001. R/o. Plot No.2 & 3, H.No. 10-6-95/3/2, Burhanpuram, Khammam-507001.
4. **Mr. Pothuganti Praveen Kumar** S/o. Pothuganti Purushotham, DOB: 15/06/1964, Occ: Proprietor, M/S. Praveen Enterprises, (Steel and Cement Trading) Shop No. 2-1-275/1, Raghava Mahal Road, Near Gandhi Chowk, Khammam-507002. R/o. H.No.2-5-141, Bakthapothana Veedhi Near Gandhi Chowk, Khammam-507002.
5. **Mrs.Vangaveeti Ranga Kumari** W/o. Vangaveeti Nagender, DOB: 22/04/1971, Occ: Property Holder, R/o. F.No. T-4, 4h Floor, Raja Sree G.N.Classic Apts., Burhanpuram, Khammam 507002.
6. **Mr. Mallempati Narasimha Rao** S/o. M. Buchaiah, DOB:01/07/1979, Occ: Proprietor, M/s. Sri Vijaya Laxmi Multi Speciality Hospital, D.No.11-1-79, N S T Road, Opp: Cure Hospital, Khammam-507002. R/o. H.No.16-17-227, Dwaraka Nagar, Gattaiah Centre, Khammam 507002.

Please take notice that the above Dispute is filed against you for recovery of **Rs,5,26,030/-** (Rupees Five Lakhs Twenty Six Thousand Thirty Only) the same is posted to **23-07-2024** for your appearance before the Office of Deputy Registrar of Chits/ Arbitrator, Red Hills at Hyderabad at **02.30 PM.** If you fail to attend the Office of Deputy Registrar of Chits/ Arbitrator on that day the matter will be heard and decided exparte.

//BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR//
**Sd/- FOREMAN/BRANCH MANAGER CHIKKADPALLY BRANCH**

## సింగరేణిలో యోగా దినోత్సవం



*ఇల్లందు,అర్బన్,జూన్, ప్రభాతవార్త21:*

ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగ సింగరేణి ఇల్లందు ఏరియాలో ఈ వేడుకలను జీఎం జాన్ ఆనంద్ అధ్వర్యంలో ఘనంగా జరిపారు. ఈ సందర్భంగవైసీఓఏ క్లబ్ నందు యోగా ఆసనాలు వేశారు. యోగ మనసిక, శారీరక అరోగ్యానికి దోహదం చేస్తుందన్నారు.



మనసును మనం చేసే పనిపై నిమగ్నం చేసేందుకుదోహదం చేస్తుందన్నారు. ప్రతి రోజు ఒక గంట పాటు ప్రతి ఒక్కరు యోగా చేయాలన్నారు. తద్వార మానసిక ఒత్తిడి దూరమై మనోధైర్యం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, శ్రీనివాస్‌రావు, వెంకటేశ్వర్లు, మల్లయ్య, జీవి మోహన్‌రావు, మహిళా క్లబ్ కార్యదర్శి మణిమల్లయ్య, అదికారులు, కార్మికులుపాల్గొన్నారు.

## అంగన్‌వాడీలకు నూతన విద్యావిధానంపై శిక్షణ

*అశ్వారావుపేట రూరల్, జూన్ 21 ప్రభాతవార్త:*

అంగన్‌వాడీ టీచర్‌లకు నూతన విద్యా విధానంకు సంబంధించి శిక్షణా కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో సిడిపిఓ రోజారాణి మాట్లాడుతూ నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ విద్య విధానంలో భాగంగా మార్పులు, కొత్త సర్క్యులమ్‌లను మండలంలోని అంగన్‌వాడీ టీచర్‌లకు బ్యాచ్‌ల వారీగా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. మారిన విధానాలను శిక్షణ అనంతరం అంగన్‌వాడీ కేంద్రాలలో అమలు చేయాల్సి ఉంటుందన్నారు. ఈ క్రమంలో సంబంధిత సిలబస్ పుస్తకాలను టీచర్‌లకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీలు జె వరలక్ష్మి, ఇ మాధవి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్‌లు పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాలలో ప్రవేశాలకై 24న ఎంపిక ప్రక్రియ

*అశ్వారావుపేట టౌన్, జూన్ 21 ప్రభాతవార్త:*

తెలంగాణ క్రీడా పాఠశాలలు అయిన హకీంపేట, కరీంనగర్, అదిలాబాద్‌ల నందు 4వ తరగతి ప్రవేశాల కోసం మండల స్థాయిలో ఈనెల 24న ఎంపికలు నిర్వహించడం జరుగుతుందని విద్యాశాఖ పేర్కొంది. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం పి హరిత ఆధ్వర్యంలో వ్యాయామ ఉపాధ్యాయులచే ఎంపికలు నిర్వహించడం జరుగుతుందని కావున మండలంలో 4వ తరగతి చదువుతున్న అన్ని కులాలకు సంబంధించి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనాలని కోరారు. అలాగే అప్లికేషన్‌తో పాటు ఆధార్‌కార్డు ఒర్జినల్ అండ్ జిరాక్స్, స్టడీ సర్టిఫికెట్, బర్త్ సర్టిఫికెట్, 3వ తరగతి మార్కులు ప్రోగ్రస్ రిపోర్టు, 4పాస్ ఫోటోలు, కుల ధృవీకరణ పత్రం తీసుకురావాలని వివరాలకు 9676245852కు సంప్రదించాలని కోరారు.

## మరణించిన జర్నలిస్టుల పిల్లలకు మీడియా అకాడమీ చేయూత

*సత్తుపల్లి, జూన్ 21, ప్రభాతవార్త:*

మరణించిన జర్నలిస్టుల కుటుంబాలవారి పిల్లలకు చేయూనందించేందుకు తెలంగాణ మీడియా అకాడమి ముందుకు వచ్చిందని మీడియా అకాడమి కార్యదర్శి ఎస్. వెంకటేశ్వరరావు శుక్రవారం పత్రికలకు తెలిపారు. మరణించిన జర్నలిస్టుల కుటుంబాల వారి పిల్లలకు ప్రతి నెల రూ. 1000 చొప్పున ట్యూషన్ ఫీజ్ చెల్లించనున్నట్లు ఆయన తెలిపారు. 2024 -2025 ఈ విద్యా సంవత్సరానికి బోనఫైడ్ సర్టిఫికెట్ల వివరాలతో ఈనెల 28వ తేదీ లోగా సెక్రటరీ తెలంగాణ మీడియా అకాడమి ఇంటి. నెంబర్ 5-9-166 చేపల రోడ్డు, నాంపల్లి హైదరాబాదు 500001 చిరునామాకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మరణించిన జర్నలిస్టుల కుటుంబాలవారి పిల్లలు ఈ అవకాశాన్ని సధ్వినియోగం చేసుకోవాలని వెంకటేశ్వరరావు కోరుతున్నారు.

## బకాయి వేతనాలను చెల్లించండి

*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*



ఇల్లెందు పురపాలకంలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని సిఐటియూ అనుబంధ మున్సిపల్ యూనియన్ నాయకులు వేణు, తాళ్లూరి కృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం సమస్యలతో కూడిన పోస్టర్‌తో స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేతనాలను సకాలంలో చెల్లించకపోవడంతో అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామన్నారు. అంతే కాకుండా 20 నెలల పీఎఫ్ ఏమైందని ప్రశ్నించారు. ఏరియర్స్ విషయమై స్పందించడం లేదని, గడిచిన 12 నెలలుగా పెరిగిన రూ.1000 జీతాన్ని ఎందుకు చెల్లించడం లేదని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కమిషనర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ జూన్ 25వ వరకు బకాయి వేతనాలను చెల్లిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. సమస్యలపై అధికారులు స్పందించని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని పేర్కొన్నారు.

## ఘనంగా జయశంకర్ వర్ధంతి



*ఇల్లందు,అర్బన్,జూన్, ప్రభాతవార్త21:*

తెలంగాణ ఉద్యమ పితామహుడు స్వరాష్ట్ర సాధన నినాద రూపకర్త సూత్రదారి ప్రొపెసర్ కొత్తపల్లి జయశంకర్ వర్థింతి వేడుకలను శుక్రవారంపట్టణంలో ఘనంగా నిర్వమించారు. ఈ సందర్భంగ అయన చిత్రపటానికి పలువురు నివాళిలర్పించారు. ఈ మేరకు అయన తెలంగాణ రాష్ట్ర సాధన కోసంచేసిన ఉద్యమం, యువతను ఉద్యమం వైపు నడిపించిన తీరును ఈ సందర్భంగ గుర్తు చేసుకున్నారు. అయన కన్న తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన సాదించుకున్నప్పటికిఅ సహకారానిన్ని స్వయంగా చూడకుండానే ఈ లోకాన్ని విడిచి వెళ్ళటం బాధించిదన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు దిండిగాల రాజేందర్, సత్యనారయణ, కృష్ణయ్య, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ఇఫ్టూ రాష్ట్ర సదస్సు వాల్ పోస్టర్స్ ఆవిష్కరణ




*ఇల్లందు,అర్బన్,జూన్, ప్రభాతవార్త21:*

ఈ నెల 23న మహబుబాద్‌లో జరిగే ఇఫ్టు రాష్ట్ర స్థాయి సదస్సుకు సంధించిన వాల్ పోస్టర్‌ను రైల్వే కాంట్రాక్టు కార్మికులు శుక్రవారం ఆవిష్కరించారు. అసంఘం బాద్యలు అవిష్కరించారు. ఈసందర్భంగవారు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం కార్మికులకు సంబందించిన 29 చట్టాల రద్దు, నాలుగు లేబర్ కోడ్స్‌ను తీసుకోని రావాలనే నిర్ణయాన్ని పూర్తిగావ్యతిరేఖిస్తున్నట్లు వారు తెలిపారు. పోరాటం చేసి సాధించుకున్న కార్మికుల హక్కులను, చట్టాలను బిజేపి ప్రభుత్వం రద్దు చేసి కార్పొరేట్ సంస్థలకు మేలుచేయాలని చుస్తుందన్నారు. దీన్ని అడ్డుకునేందుకు పోరాటం చేయాల్సి సమయం వచ్చిందన్నారు. దీని దృష్టా మహబుబాద్‌లో జరిగే ఈ సదస్సును విజయవంతంచేయాలన్నారు. ఈ కార్యాక్రమంలో శ్రీనువాస్, లక్ష్మణ్, గణేష్, శ్రీను, సాయి, సాంబ తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో మానసిక ప్రశాంతత

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

యోగాతో మానసిక ప్రశాంతతతో పాటు అనారోగ్య సమస్యలను అధిగమనించవచ్చునని ఎంపీడీవో జమలారెడ్డి అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలో బూర్గంపహాడ్ పంచాయతీ పరిధిలోని అమృత సరోవర్ ట్యాంకు వద్ద ఈజీఎస్ ఏపీవో విజయలక్ష్మి, ఉపాధి హామీ కూలీలతో కలిసి శుక్రవారం యోగ ఆసనాలు చేశారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలి: కాంగ్రెస్



*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*

నీట్ పరీక్షా పేపర్ లీక్ కావడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు ఆందోళనకరంగా మారిందని పరీక్ష రాసిన విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియేల్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జాతీయ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ కెసి వేణుగోపాల్ ఆదేశానుసారం దేశవ్యాప్తంగా నీట్ పరీక్షల్లో జరిగిన అక్రమాలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాజపా ప్రభుత్వ అసమర్ధత వల్లే నీట్ పరీక్షా పేపర్ లీకేజీకి గురైందని ఫలితంగా విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్ధకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు విద్యార్థులు సైతం ఎంతో మనోవేదనకు గురవుతున్నారని మానసికంగా కుంగిపోతున్నారని తెలిపారు. ఎంతో కష్టపడి విద్యార్థులు పరీక్షలకు సిద్ధమై పరీక్షలను రాస్తే పరీక్షా పేపర్ లీకేజీకి గురవ్వడం వల్ల మనోవేదనకు గురవుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా లీకేజీకి కారకులైన వారిని కఠినంగా శిక్షించి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించిన నిరసన కార్యక్రమం అనంతరం తహసిల్దార్‌కు వినతి పత్రంను అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి జాఫర్, వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్‌కోరి, స్వరూప, కమలమ్మ, యదల్లపల్లి అనసూయ, కౌన్సిలర్లు వార రవి, కొక్కు నాగేశ్వర్‌రావు, పత్తి స్వప్న, మాజీ కౌన్సిలర్ కమల్‌కోరి, హిమాం, రాములు, వర్మ, ఇబ్రహీం, సైదా మియా, తాళ్లపల్లి ఈశ్వర్ గౌడ్, చిన్న శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నీట్ స్కాంపై విచారణ చేసి బాధ్యులను శిక్షించాలి

*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*

నీట్ పరీక్షా పత్రాల లీకేజీకి కారకులైన వారిని గుర్తించి తగు విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం



మండల కార్యదర్శి అబ్దుల్ నభి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక మార్కెట్ సెంటర్లో దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య విద్యను అభ్యసించాలని దేశంలో 24లక్షల మంది విద్యార్థులు అహర్నిశలు కష్టపడి నీట్ పరీక్షను రాస్తే కొంత మంది విద్యార్థుల భవిష్యత్తును పనంగా పెట్టి పరీక్షా పత్రాలను లీక్ చేయడం వల్ల వారి భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని అన్నారు. నీట్ పరీక్ష రాసిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మెడికల్ ఎంట్రన్స్ పరీక్షలను నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం ఇవ్వాలని అన్నారు. ఒక వైపు నీట్ పరీక్షపై ఆందోళనలు జరుగుతుండగానే మరోవైపు పీజీ అర్హత కోసం యూజీసీ నిర్వహించిన నెట్‌లో కూడా అనేక లోపాలు ఉండటం వలన నెట్‌ను రద్దు చేశారని దీని వలన పీరీక్ష రాసిన విద్యార్థు లందరూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. నీట్, నెట్ పరీక్షలపై వెంటనే సుప్రీం కోర్టు జోక్యం చేసుకుని స్కాంలపై విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉన్న విద్యారంగంపై కేంద్ర ప్రభుత్వం అజమాయిషీ చలాయించడం తగదని అన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి కృష్ణ, ఆలేటి కిరణ్‌కుమార్, జలాల్, అభిమన్యు, ఎస్ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో మానసిక,శారీరక ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయి

### యోగా గురువు పూజ్యశ్రీ మూర్తిజీ

*దమ్మపేట రూరల్ , ప్రభాతవార్త*

: యోగా వలన సకల మానసిక, శారీరక రుగ్మతలు తొలగి మనస్సు ఆనందంగా ఆహ్లాదంగా ఉంటుందని యోగా గురువులు, గాయత్రీ సంజీవని ఆశ్రమ వ్యవస్థాపకులు ప్రేమ్‌సుస్థిర మూర్తీజీ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక గాయత్రీ ఆశ్రమంలో ఏర్పాటు చేసిన యోగా శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్థులు యోగా గురించి తెలుసుకున్నారు. గురువుల సూక్ష్మ సంరక్షణలో యోగాసనములు ,వాటి వలన కలిగే ఆరోగ్య ప్రయోజనములు, మానసిక ఉల్లాసముల గురించి పూర్తిగా అవగాహన కల్పించారు. భారతదేశంలో ఉద్భవించిన అతి పురాతన భౌతిక, మానసిక, ఆధ్యాత్మిక అభ్యాసమని అన్నారు. యోగా అంటే కేవలం శారీరక శ్రమ మాత్రమే కాదని, శ్వాస వ్యాయామాలతో కూడుకొని ఉంటుందన్నారు. మానవులలో ఉన్నటువంటి మానసిక ఇత్తిడిని, ఆందోళనను తగ్గించి వారిని నిరాశా నిస్పృహలతో భాదపడే వారిని భయటకు తీసుకురావడానికి



యోగా ఎంతగానో సహకరిస్తుందన్నారు. వీటన్నింటిపై పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకోవడం కోసమే భారత ప్రధాని నరేంద్ర మోడీ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రభుత్వ కార్యాలయాలలో, పాఠశాలల్లో, కళాశాల్లో, వసతి గృహాలలో, ఆశ్రమాలలో త్వని సరిగా జరుపుకోవాలని ఆదేశించారన్నారు. ఆయన వల్లనే దేశ విదేశాల్లో యోగాకు ప్రాధాన్యత సంతరించుకుందన్నారు. ఆరోగ్యాన్ని అందించే యోగాసనములు ప్రతి మనిషిలో దైనందిన జీవితంలో ఒక భాగంగా మార్చుకోగలిగితే సకల విజయాలు సిద్ధిస్తాయన్నారు.శారీరాన్ని మనసును కలిపే ప్రక్రియనే యోగా అంటారని అన్నారు. కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ నేర్చుకోవాల్సిన విద్య యోగ విద్యా అన్నారు. ఈ రోజు ప్రపంచ దేశాలన్ని యోగా విద్యా జపం చేస్తున్నాయని అన్నారు. సృష్టిలో ఉన్న ప్రకృతితో మమేకమవ్వడమే యోగా అంతరార్ధమని మూర్తీజీ తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు, స్థానికులు రాచూరు వేణుగోపాల్,లక్ష్మీ, లైన్‌మ్యాన్ కె.రామ్‌కుమార్, బిజెపి నాయకులు దారా నాగేశ్వరరావు, సత్యనారాయణ,వైకుంఠరావు, అత్తులూరి పాపారావు లక్ష్మీ, లైలా, పసుమర్తి వీరేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## జయశంకర్ సర్‌కు నివాళి అర్పించిన ఎమ్మెల్యే జారె



*దమ్మపేట, జూన్ 21 ప్రభాతవార్త:*

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు విశేషంగా కృషిచేసిన ప్రొఫెసర్ జయశంకర్ వర్థంతి కార్యక్రమాన్ని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గండుగులపల్లిలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ జయశంకర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా తన జీవితాన్ని తెలంగాణ కోసం అంకితం చేసిన మహనీయుడు జయశంకర్ సర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించిన ఎమ్మెల్యే



*దమ్మపేట, జూన్ 21 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రతీ రోజు ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.శాసనసభ్యులు జారె ఆదినారాయణ నియోజకవర్గంలోని పలు గ్రామాల నుండి పలు సమస్యలతో వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి వాటి పరిష్కారానికి కృషి చేశారు. సత్వరమే సంబంధిత అధికారులతో మాట్లాడి ఆదేశాలు జారీ చేశారు. క్యాంప్ ఆఫీస్‌కు వచ్చిన వారిని మర్యాదపూర్వకంగా పలకరిస్తూ, ఆప్యాయంగా మాట్లాడుతూ వారి యొక్క సమస్యలను తెలుసుకున్నారు. ఎటువంటి సమస్య ఉన్న తెలపాలని అన్నారు.

## మణుగూరులో 14కేజీల గంజాయి పట్టివేత

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 21 :*

ఇద్దరు వ్యక్తులు బైక్‌పై 14కేజీల గంజాయి తీసుకెళ్తుండగా శుక్రవారం పట్టుకొని గంజాయిని స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదుచేసినట్లు మణుగూరు సీఐ సతీష్‌కుమార్ తెలిపారు. మండల కేంద్రంలోని రాజుపేట క్రాస్‌రోడ్డుపై మణుగూరు ఎస్సై మేడ ప్రసాద్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా బైక్‌పై వెళుతున్న ఇద్దరు వ్యక్తులను ఆపి తనిఖీ చేయగా వారి వద్ద గంజాయి పట్టబడిందన్నారు. ఒరిస్సా రాష్ట్రం మల్కనగిరి జిల్లా, చిత్రకొండ నుంచి గురు కిలాల్, బోదు మంథాల్ అనే ఇద్దరు వ్యక్తులు బజాజ్ పల్సర్ బైక్‌పై మణుగూరు మీదుగా హైదరాబాద్‌కు 14కేజీల గంజాయితో వెళుతున్నారు. రాహుల్‌కుమార్ అనే వ్యక్తి ద్వారా ఈ గంజాయిని తీసుకొని హైద్రాబాద్ ప్రాంతంలో అమ్మేందుకు బయల్దేరారు. వీరిని పట్టుకొని రూ.3,48,250 విలువగల 14కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొని కేసు నమోదుచేసి కోర్టుకు పంపినట్లు తెలిపారు.

## గిరిజన సంక్షేమ శాఖలో బదిలీలు, పదోన్నతలు చేపట్టాలి



*అశ్వారావుపేట టౌన్, జూన్ 21 ప్రభాతవార్త:*

గిరిజన సంక్షేమ శాఖలో బదిలీలు, పదోన్నతలు చేపట్టాలని కోరుతూ మండల కేంద్రం అశ్వారావుపేటలో గిరిజన ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. స్థానిక బాలికల ఆశ్రమ పాఠశాలలో మధ్యాహ్నభోజన విరామ సమయంలో జరిగిన కార్యక్రమంలో టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ కె మాదవరెడ్డి మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖలో విద్యారంగ, ఉపాధ్యాయుల, విద్యార్థుల సమస్యలపై రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిరసన కార్యక్రమాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. సర్వీస్ రూల్స్ ప్రకటించాలని, బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలని, కన్వర్టడ్ ఆశ్రమ పాఠశాలలకు పోస్టులు మంజూరు చేయాలని, 317 అప్పీళ్ళను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై ఈనెల 24న ఐటిడిఏ ముందు జరుగు నిరసన ప్రదర్శనకు ఉపాధ్యాయులు కదలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డి సునీత, నర్సింహారావు, రవి, భాస్కర్, రమేష్, విమల, విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

## పామాయిల్ తోటలను సందర్శించిన అధికార బృందం



*దమ్మపేట, జూన్ 21 ప్రభాతవార్త:*

మండలంలోని పామాయిల్ తోటలను, పామాయిల్ కర్మాగారాన్ని జాతీయ, ఎపికి చెందిన అధికార బృందం సభ్యులు సందర్శించి పరిశీలించారు. మండలంలోని ఆకినేపల్లి, దమ్మపేట గ్రామాలలోని పామాయిల్ తోటలను, అప్పారావుపేట పామాయిల్ కర్మాగారాన్ని జాతీయ బయోడైవర్సటీ డైరెక్టర్ కమిటి చైర్మన్ సి అచలేందర్ ఐఎఫ్ఎస్, ఆంధ్రప్రదేశ్ బయోడైవర్సటీ చైర్మన్ జయరాజ్ ఐఎఫ్ఎస్, పెదవేగి సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎంవి ప్రసాద్, జిల్లా ఉద్యాన మరియు పట్టుపరిశ్రమ అధికారి కె సూర్యనారాయణలను సందర్శించారు. పామాయిల్ తోటలను సందర్శించి రైతులు పొందుతున్న రాయతీలు, లాభాలు, పామాయిల్ పంట వలన జరిగిన ఈ ప్రాంత అభివృద్ధి తెలుసుకొని సంతోషం వ్యక్తం చేశారు. ఈ ప్రాంత రైతులు పాటిస్తున్న సాగు విధానాలు, అంతర్ పంటల విధానాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పామాయిల్ రైతు సంఘ నాయకులు ఆలపాటి రామచంద్రప్రసాద్, ఉద్యాన అధికారి కె సందీప్, ఆయిల్‌ఫెడ్ డిడిఎ బాలకృష్ణ, రాజశేఖర్‌రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ ఉద్యమ ఫలితమే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు

*పాల్వంచ టౌన్, జూన్ 21 - ప్రభాతవార్త:*

తెలంగాణ ఉద్యమ నేత జయశంకర్ ఉద్యమాల ఫలితమే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిందని డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపలిలన జయశంకర్ సర్ వర్ధంతి సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా కన్వీనర్ మంజూర్ ఆధ్వర్యంలో నివాళి నిర్వహించారు. శుక్రవారం అమరవీరుల స్తూపం వద్ద జయశంకర్ చిత్రపటానికి కొత్వాల పూల మాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమంలో ఉద్యమకారుల పోరాటాలు, ఆత్మబలి దానాలు చూసి చలించిన అప్పటి యూపీఏ చైర్మన్ సోనియాగాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ప్రకటించారన్నారు. అమరవీరుల, ఉద్యమకారుల కుటుంబాల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీయూఎఫ్ జిల్లా కన్వీనర్ ఎండీ మంజూర్, నాయకులు ఇజాగాని రవిగౌడ్, బొల్లం భాస్కర్, బుడగం నాగేశ్వరరావు, కొండం వెంకన్న, జన సమితి జిల్లా అధ్యక్షుడు బరిగడి దేవదానం, హుస్సేన్, నిమ్మల రాంబాబు, పూనెం రమేష్,



చంద్ర నరసింహారావు, కాంగ్రెస్ నాయకులు కాపర్తి వెంకటాచారీ, జల్లారపు నాగేశ్వరరావు, వాసుమళ్ల సుందర్‌రావు, శనగ రాంచందర్, గొడ్ల మోహన్‌రావు, ఆంగోత్ సురేష్ నాయక్, కేసుపాక ముత్తయ్య, కందుకూరి రాము, పులి సత్యనారాయణ, పాకాలపాటి రోశయ్య చౌదరి, మస్నా శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

# పతనమవుతున్న అటవీ భూములు

- పైసల్ వసూల్ చేస్తున్న సిబ్బంది
- దోజర్లతో ఫారెస్టు భూములను సదనం చేస్తున్న ఆక్రమణదారులు
- పట్టించుకోని ఉన్నతస్థాయి అధికారులు
- శ్రీనివాసరావు ప్రాణత్యాగం వృథా అవుతుందంటూ మండిపడుతున్న ప్రజలు





చంద్రుగొండ, జూన్ 20 – ప్రభాతవార్త: మండలంలోని అటవీ భూములు పతనం మొదలైంది... అదే ఫారెస్టు భూముల కోసం ఒక ప్పటి మృతుడు రేంజర్ చలమల శ్రీనివాసరావు తన ప్రాణాన్ని సైతం త్యాగం చేసి కాపాడిన ఫారెస్టు భూములను ఇప్పుడు అదే ఫారెస్టులో విధులు నిర్వహిస్తున్న కొందరి కిందిస్థాయి అధికారులు మామూలు తీసుకుంటూ అక్ర మార్కులకు అండగా నిలిచి ఫారెస్టు భూములను పోడు భూములుగా మారుస్తూ శ్రీనివాసరావు ప్రాణ త్యాగానికి అర్థం లేకుండా చేస్తున్న సిబ్బందిపై ఉన్నత స్థాయి అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. ఫారెస్టు కాస్త పోడు భూమిగా మారే ప్రమాదం ఉందంటూ మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. చంద్రగుండ మండ లం వెంకట్యాతండా గ్రామం ఆనుకొని ఉన్న పోకలగూడెం బీట్‌లో విధులు నిర్వహిస్తున్న కొందరు అటవీ సిబ్బంది, అదే ఫారెస్టు ఆనుకొని ఉన్న పోడు పట్టాదారులు కొందరు నుంచి వేలు, లక్షల్లో ముడుపులు తీసు కుంటూ ఫారెస్టును దగనగరుండి మరి జేసీపీ దోజర్ల సాయంతో అడవిని ధ్వంసం చేయిస్తూ పెద్ద పెద్ద వృక్షాలను తొలగించి చదును చేయి స్తున్న అక్రమణ దారులకు సహకరిస్తున్నారు అంటూ మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. అందులోనే భాగంగానే గురువారం పోకలగూడెం బీట్ పరిధిలోని ఓ వ్యక్తి పట్టపగలే దోజర్లతో ఫారెస్టు తొలగిస్తూ చదును చేయిస్తున్న అక్రమణ దారుడుతో అటుగా వెళ్లిన ఫారెస్టులో పనిచేస్తున్న కిందస్థాయి అధికారులు కొందరు దోజర్‌ను ఆపి బేర సారాలు చేసినట్లు సమా చారం. అనుకున్న ముడుపులు రాకపోవడంతో దోజర్‌ను ఫారెస్టు కారాలయలయానికి తీసుకు రాకుండా వంక నంబర్ గ్రామంలో ఓ ఇంటి వద్ద ఉంచి చంద్రుగొండ పాత ఫారెస్టు కార్యాలయంలో సెటిల్‌మెంట్ చేసి వేలల్లో వసూ లు చేసినట్లు సమాచారం. ఆశ్చర్యకమైన విష యం ఏమిటంటే కొన్ని నెలల క్రితం అదే ప్రాం తంలో పోడు పేరుతో ఫారెస్టును జేసీబీతో ధ్వం సం చేస్తూ పట్టుబడి లక్షల్లో జరిమానా కట్టినట్లు తెలుస్తుం ది. అక్కడే మళ్లీ దోజర్లతో సదును చేయిస్తూ ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. అంటే అక్ర మార్కులు ఏ స్థాయిలో ఫారెస్టు భూములను ఆక్రమిం చుకున్నారు చెప్పనక్కర్లేదు అనుకుంటా. ఇప్ప టికే మండలం లోని ఫారెస్టు భూములను పెద్ద మొత్తంలో ఆక్రమించుకున్నట్లు మండల ప్రజలు చర్చించు కుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతా ధికారులు స్పందించి ఆక్రమ ణకు గురైన ఫారెస్టు భూములను అడ్డుకొని ఆక్రమణ దారుడికి సహకరిస్తే కఠిన చర్యలు తీసుకోకపోతే ఉన్న ఫారెస్టు కాస్త మాయ మైపోయే ప్రమాదం ఉంటూ మండల ప్రజలు మండిపడుతున్నారు.

# ఘనంగా అంతర్జాతీయ దినోత్సవ వేడుకలు











ఖమ్మం విద్యావిభాగం, జూన్ 11, ప్రభాతవార్త:

**రెజొనెన్స్ శ్రీనగర్‌లో.....**

స్థానిక శ్రీనగర్ కాలనీ రెజొనెన్స్ స్కూల్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరిం చుకొని యోగా ఆసనాలు విద్యార్థుల కోలాహలం తో యోగాదేను ఘనంగా శుక్రవారం నిర్వహిం చడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు పాల్గొని మాట్లాడుతూ యోగా ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక, అధ్యాపకేత సిబ్బంది పాల్గొన్నారు.

**హార్వెస్ట్ విద్యా సంస్థలో....**

కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారం ప్రతి సంవత్స రం జూన్ 21 తారీఖున నిర్వహించుకునే అంత ర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను మమత రోడ్డులోని హార్వెస్ట్ పబ్లిక్‌స్కూల్ ఆవరణలో తమ విద్యాసంస్థలైన స్ప్రింగ్ స్కూల్, బెండర్ రూట్స్ స్కూల్, సెడార్ వ్యాలీ ఇంటర్నేషనల్ స్కూల్, హార్వెస్ట్ మెయిన్ క్యాంపస్ విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి యోగాడేను శుక్రవారం హార్వెస్ట్ విద్యా సంస్థల యాజమా న్యం ఘనంగా నిర్వహించారు. ఈ యోగా కార్య క్రమంలో అనుభవజ్ఞులైన యోగా మాస్టర్స్ ఆదినారాయణ, మణిసుధ గార్ల ఆధ్వర్యంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ రవిమారుత్, ప్రిన్సి పల్ ఆర్.పార్వతిరెడ్డి, ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్ అకౌంట్స్ ఆఫీసర్, విఎస్ఆర్ గోపాల్, ఇంచార్జులు మానస, శ్యామల, ప్రీతి, చందన గార్లు సిబ్బంది యోగసనాలు చేశారు.

**న్యూవిజన్ పాఠశాలలో...**

శారీరక, మానసిక, ఆరోగ్యంతో పాటు ఉత్సాహాన్ని కలిగించే యోగాను రోజువారి దైనందిని లో ఒక భాగం కావాలని న్యూవిజన్ పాఠశాల ప్రిన్సిపల్ అబాద్ అలీ పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నగరంలోని న్యూవిజన్ పాఠశాలలో విద్యార్థుల చేత యోగసనాలు వేయించి మాట్లాడారు. మం దులతో తగ్గని వ్యాధుల తీవ్రతను యోగాసనాల ద్వారా అదుపు చేయవచ్చని తెలిపారు.

**సర్వజ్ఞ పాఠశాలలో...**

అంతర్జాతీయ యోగాదినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా జూన్ 21వ తారీఖున జరుపుకుం టున్నారు. యోగా దినోత్సవాన్ని విడివోస్ కాలనీలో సర్వజ్ఞ పాఠశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యోగాలో పాల్గొని డైరెక్టర్ నీలిమ మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో బాగమైన యోగా నేడు ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందిందని అనేక రకాల శారీరక మానసిక రుగ్మతలకు యోగా ఒక మంచి ఔషదంగా పనిచేస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ నాగేంద్రకుమార్, అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రియదర్శినిలో యోగా దినోత్సవ సంబరాలు....**

ప్రియదర్శిని మహిళ సాంకేతిక కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్‌బాబు మాట్లాడుతూ యోగా అనేది ఒక వ్యక్తిని శారీరకంగా, మానసికంగా సానుకూలంగా ప్రభావితం చేసే అసంఖ్యాక ప్రయోజనాలను కలిగి ఉండే ఒక సాధనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంక టరమణ, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.గోపాల్, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని యోగసనాలు వేశారు.



## పోలీస్‌శాఖలో పనిచేసే ప్రతీ ఒక్కరూ యోగాను అలవర్చుకోవాలి

- పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవం
- పాల్గొన్న అడిషనల్ ఎస్పీ సాయిమనోహర్

కొత్తగూడెం క్రైం, జూన్ 21 – ప్రభాతవార్త: అంతర్జాతీయ యోగా దినోత్సవానిన పురస్కరించుకొని హేమచంద్రాపురంలో ఉన్న పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోజిల్లా ఆర్ముడ్ రిజర్వు పోలీస్ అధికారులు, సిబ్బందికి యోగా శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. జిల్లా అదనపు ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయిమనోహర్ పాల్గొని మాట్లాడుతూ... నిత్యం శాంతి భద్రతలను పరిరక్షించేందుకు బాధ్య తగా విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు సేవలందిస్తున్న పోలీస్ శాఖలో పనిచేసే ప్రతీ ఒక్కరూ యోగాను అలవాటు చేసుకోవాలని సూచించారు. యోగా సాధన ద్వారా ఒత్తిడిని దూరం చేసి మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అన్నారు. ప్రపంచంలో భారతదేశం అందించిన గొప్ప వరం ఈయోగా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్బీ ఇన్స్పెక్టర్ నాగరాజు, ఎంటీవో సుధాకర్, ఆర్ఐ ఆపరేషన్స్ రవి, అడ్మిన్ ఆర్ఐ లాల్‌బాబు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## యోగాతో అనారోగ్య సమస్యలు దూరం

- డీఆర్‌డీవో మెరుగు విద్యాచందన

చుంచుపల్లి, జూన్ 21 – ప్రభాతవార్త:



యోగాతో అనారోగ్య సమస్యలు దూరం అవుతాయని డీఆర్‌డీవో మెరుగు విద్యాచందన అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా చుంచుపల్లి మండలంలోని పెనగడప పంచాయతీ పరిధిలో ఉన్న మాలుగూడెం హాబిటేషన్‌లో చింతలచెరువు కుంటలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల వద్ద కూలీలతో యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. డీఆర్‌డీవో ఏపీఎల్ విద్యాచందన పాల్గొని యోగాతో అనారోగ్య సమస్యలన్నీ దూరం అవుతాయని ప్రతీరోజు ఉదయం ఒక అరగంట పాటు యోగా చేయాలని సూచించారు. రుద్రంపూర్ ఉన్నత పాఠశాల పీడీ కవిత యోగాసనాలు చేయించారు. ఎంపీవో గుంటి సత్యనారాయణ, ఈజీఎస్ ఏపీవో రఘుపతి, డీఆర్‌డీవో ఈసీ రాజు, పంచాయతీ కార్యదర్శులు చెన్నకేశవ, హనుమంతరావు, ఈజీఎస్ ఈసీ పిల్లి నాగరాజు, టీఏ అనీల్ పాల్గొన్నారు.

## కేటీపీఎస్ స్క్రాబ్ టెండర్ల అవినీతి, అక్రమాల నిగ్గు తేల్చేవరకు విశ్రమించను

- కేటీపీఎస్‌ను సందర్శించిన ఎమ్మెల్యే కూనంనేని

పాల్వంచ, జూన్ 21 – ప్రభాతవార్త:



కేటీపీఎస్ స్క్రాప్ టెండర్ల అవినీతి అక్రమాల నిగ్గు తేల్చేంతవరకు విశ్ర మించనని కొత్తగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఇటీవల కాలంలో కేటీపీఎస్ ఓఅండ్ఎం స్క్రాప్ టెండర్,తరలింపు విషయా ల్లో వచ్చిన అవినీతి, ఆరోపణలు నేపద్యంలో శుక్రవారం ఓఅండ్ఎం డీడీ ప్రాంతాన్ని ఆకస్మికంగా సందర్శించారు. అనంతరం సీఈ ఛాంబర్‌లో అధికారులతో భేటీ అయ్యారు. టెండర్ ప్రక్రియ వివారణ కమిటీకి అందించిన నివేదికలు తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కోట్ల రూపాయల విలువైన ప్రజాధనం దుర్వినియోగం అయినాయని వస్తున్న వార్తల నేపద్యంలో సమగ్ర విచారణ చేపట్టి నిజాలను ప్రజల ముందుకు ఉంచాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే గత ప్రభుత్వంలో జరిగిన టెండర్ ప్రక్రియపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని అన్నారు. తెలంగాణకు తలమానికంగా ఉన్న కేటీపీఎస్‌లో అవినీతిని సహించేది లేదని అన్నారు. ప్రజాధనాన్ని కొల్లగొట్టాలని చూస్తే సహించమన్నారు. ఈ కార్యక్రమంలో ఓఅండ్ఎం సీఈ, ఎస్ఈ, తహసీల్దార్ వివేక్, మున్సిపల్ కమిషనర్ స్వామి, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, ముత్యాల విశ్వనాథం, అడుసుమల్లి సాయిబాబా, వీసంశెట్టి పూర్ణచందర్‌రావులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులు పంపిణీ చేసిన మేయర్

**కార్పొరేషన్, జూన్ 21, ప్రభాతవార్తం**

రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు ఖమ్మం మున్సిపల్ పరిధిలోని 30,32,33,35,36,46,47,48 డివిజన్లలో మంజూరైన కళ్యాణలక్ష్మి షాదిముబారక్ చెక్కులను లబ్ధిదారులకు ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ చేతుల మీదుగా శుక్రవారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 35వ డివిజన్ కార్పొరేటర్ ఎల్లంపల్లి వెంకట్రావు, మాజీ కార్పొరేటర్ బాలగంగాధర్ తిలక్, బాణాల లక్ష్మణ్, బాలిని శ్రీనివాస్, రాజ్జి, దుయ్యల నాగేశ్వరరావు, కాటం కొమరయ్య, మరాఠి బీరేష్, బండ రవి, దేవర వెంకన్న, సంగరం ఉపేదంర్, రామకృష్ణ, తుపాకుల మధు, రేగు రవీందర్, జాకీర్, జానీ, మియా, గోపాల్, రవి, నిమ్మలబోయిన సురేష్, బోజడ్ల సత్యనారాయణ, సింగం అంజయ్య, తవిడబోయిన రవి, ఆలే సాయికుమార్, యం.రామకృష్ణ, శ్రీనివాస్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.





ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్



## యోగా గురువులకు ఘన సన్మానం

**ఖమ్మం కల్చరల్, జూన్ 21, ప్రభాతవార్త:**

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో వీడియోస్ కాలనీ సాయిబాబా గుడి ప్రాంతం నందు యోగా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. యోగ డ్రిల్స్ త్రీ అనంతరం యోగ టీచర్ తెల్లాకుల కోటేశ్వరరావు మాట్లాడుతూ ఈ గుడి ప్రాంతంలో ప్రతి రోజు యోగా సాధన ఉంటుందని యోగ చేయడం వల్ల జ్ఞాపకశక్తి పెరిగి శ్రమ ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగి ఆరోగ్యవంతులుగా ఉంటారని అన్నారు. కావున ఆరోగ్యవంతమైన జీవితం గడపాలంటే తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ యోగా ఆసనాలను అనుసరించాలని సూచించారు. అనంతరం యోగా గురువులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్స్ చైతన్య కిషోర్, సాధకులు వైరా మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్, నాగండ్ల సుధాకర్, లక్ష్మణ్; భాస్కర్‌రెడ్డి, చావా నాగేశ్వరరావు, శివరామకృష్ణ తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి

**ఖమ్మం లీగల్, జూన్ 21, ప్రభాతవార్త:**

ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా బార్ అసోసియేషన్ హాల్‌లో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేరెళ్ళ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాదులు ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిచ్చాల తిరుమలరావు, కిలారు బాబ్జి, సీనియర్ న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## గాయపడ్డ వెనిగళ్లకు దయాకర్ రెడ్డి పరామర్శ

**క్రైం ఖమ్మం, జూన్ 21, ప్రభాతవార్త:**

ప్రమాదవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయ పడి చికిత్స పొం దుతున్న అనంతరం విశ్రాంతి తీసు కుంటున్న అల్లి పురం గ్రామానికి చెందిన ప్రముఖ కాంగ్రెస్ నాయకులు వెనిగళ్ల నాగేశ్వరరావు శుక్రవారం పరామర్శించారు. ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ స్వయంగా వెళ్లి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కవి సార్వభౌమ శ్రీనాథ కవి వారసుని సందడి



**ఖమ్మం కల్చరల్, జూన్ 21, ప్రభాతవార్త:**

ఖమ్మం స్థానిక గుట్టలబజార్‌లోని శ్రీరామకృష్ణ విద్యాలయంలో కవి సార్వ భౌమ శ్రీనాథుని వంశీకులు 13 వారసులు అయినటువంటి డాక్టర్ కావూరి శ్రీనివా సశర్మ శుక్రవారం సందడి చేశారు. వీరు పురావస్తు శాఖలో పనిచేసి ఎన్నో తాళ పత్ర గ్రంథాలను తెలుగులోకి అను వదించారు. ఎంతో మన దేశ సంప దను గుప్త నిధుల నుండి తీయించి ప్రభుత్వానికి అందజేశారు. వీరి రాక మా పాఠశాల అదృష్టం అని వారితో కలిసి మాట్లాడిన కాస్త సమయంలోనే ఉపాధ్యాయుల్లో ఎంతో చైతన్యాన్ని, ఎన్నో కొత్త విషయాలను పరిచయం చేశారు అని పాఠ శాల ప్రధానాచార్య సంతోష గౌతం అన్నారు. కార్యక్రమంలో ఆచార్యులు పాల్గొన్నారు.

## పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో యోగా దినోత్సవం



**క్రైం ఖమ్మం, జూన్ 21, ప్రభాతవార్త:**

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొనిఒ శుక్రవారం నగరంలోని పోలీస్ రికార్డ్స్‌లో యోగా దినోత్సవం నిర్వహించారు. యోగా గురువు వి.సురేష్ మాట్లాడుతూ యోగ వల్ల శారీరక మానసిక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని వివరించారు. యోగా అనేది భారతదేశంలో ఉద్భవించిన పురాతన భౌతిక మానసిక ఆధ్యాత్మిక అభ్యాసమని పేర్కొన్నారు. కేవలం శారీరక శ్రమ మాత్రం కాదని శ్వాస వ్యాయమాలతో కూడుకొని ఉంటుందన్నారు. మనుషుల్లో ఉన్నటువంటి ఒత్తిడిని ఆందోళన తగ్గించి వారిని నిరాశ నిస్పృహల నుండి బయటకు తీసుకురావడానికి ఉపయోగపడుతుందన్నారు. యోగాపై ఆగమన పెంచుకోవడం కోసమే ప్రతి ఒక్కరూ ప్రపంచ యోగా దినోత్సవం జరుపుకోవడం విశేషం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు సురేష్, కామరాజు, శ్రీశైలం, పోలీస్ హెడ్ క్వార్టర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాన్సన్ కిడ్స్‌లో ఘనంగా యోగా దినోత్సవం





**ఖమ్మం విద్యావిభాగం, ప్రభాతవార్త:**

స్థానిక జాన్సన్ కిడ్స్ పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ యోగ నోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల చిన్నారులు యోగాసనాలు,సూర్య నమస్కారాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రపంచానికి మన భారత దేశం యోగాను వర ప్రసాదంగా అంచింది అన్నారు. శారీరకంగా, మానసి కంగా ఒత్తిడి తగ్గించడానికి యోగ ఉపయోగ పడుతుందని తెలియ చేసారు. మన దేశంలో యోగా ఆసనాలు, ధ్యానం ప్రాణాయామం వీటిద్వారా మనకు సంపూర్ణ ఆరోగ్యం కలుగుతున్నదని పేర్కొన్నారు. సోషల్ మీడియా ద్వారా విద్యార్థులకు, తల్లిదండ్రులకు యోగా దినోత్సవ శుభాకాంక్షలు ఉమా తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.



## అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు

**- నగర మేయర్**

**కార్పొరేషన్, జూన్ 21, ప్రభాతవార్త:**

అంతర్జాతీయ యోగ దినోత్సవ సందర్భంగా లకారం ట్యాంక్‌బండ్ ఎన్‌టిఆర్ పార్కు నందు యోగా పరివార్ లకారం ట్యాంక్‌బండ్ ఆధ్వర్యంలో యోగ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఖమ్మం నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ పాల్గొని యోగసానాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగా అంటే కేవలం వ్యాయామం మాత్రమే కాదు ఇది మన శరీరంలో ఒత్తిడి ఆందోళన, నిరాశన్ని తగ్గించడానికి సహాయపడుతుందని యోగా ఉపయోగాలనుతెలిపారు. యోగ పరివార్ పేరుతో ప్రత్యేకంగా మహిళల కోసమే మహిళల చేత ఉచితంగా అధ్యాయనం చేసే యోగా తరగతులను ఏర్పాటు చేసిన శ్రీలతరెడ్డిని అభినందించారు. ప్రతి ఒక్క మహిళ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ యోగా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఉప మేయర్ ఫాతిమా జోహారa, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, స్థానిక కార్పొరేటర్ ఆళ్ల నీరిషారెడ్డి, ప్రతిభారెడ్డి, మందడపు జ్యోతి, లకారం ట్యాంక్ బండ్, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సేవా రత్న ఆవార్డులు అందించిన డాక్టర్ చలమల

**కార్పొరేషన్, జూన్ 21, ప్రభాతవార్త:**

మానవహక్కుల పరిరక్షణ ప్రజా సమితి జాతీయ చైర్పర్సన్ డాక్టర్ చలమల హైమావతి గౌడ్ మొదటి వార్షికోత్సవం సందర్భంగా 70మందికి జాతీయ సేవా రత్న ఆవార్డులు శుక్రవారం ఇవ్వడం జరిగింది. తెలంగాణ ఖమ్మం పట్టణంలో తోడేటి దుర్గా ప్రసాద్ గౌడ్ జాతీయ సేవా రత్న ఆవార్డు అందుకోవటం జరిగింది. ముఖ్య అతిథులు శ్రీశ్రీ మహాకవి శ్రీనాథ వంశీకులు కావూరి శ్రీనివాస్‌శర్మ, ప్రముఖ కవి సినీ రచయిత చిలుమల బాల్‌రెడ్డి, పుడమితల్లి జాతీయ అధ్యక్షులు మాగంటి ప్రసాద్‌బాబు, తెలుగు సినిమా డైరెక్టర్ చేతుల మీదుగా అందుకున్నారు.

## ఆనాథ బాలుడికి శ్రీరామకృష్ణ విద్యాలయంలో ఉచిత విద్య

**కార్పొరేషన్, జూన్ 21, ప్రభాతవార్త:**



స్థానిక త్రీటౌన్ గుట్టలబజార్‌లోని శ్రీరామకృష్ణ విద్యాలయంలో ఒక ఆనాథ బాలుడికి ఉచిత విద్యను అందించేందుకు ముందుకు వచ్చిన శ్రీరామకృష్ణ విద్యాలయం అన్నం ఫౌండేసన్ అన్నం శ్రీనివాసరావు అభ్యర్ధన మేరకు తమ ఆశ్రమంలో పెరిగి వారిచే రాఘవ అని నామకరణం చేయబడిన బాలుడికి శ్రీరామకృష్ణ విద్యాలయంలో డా.గోంగూర వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఉచిత విద్యను అందించేందుకు ముందుకు వచ్చినారు. సంస్కృతి సంప్రదాయాలకు, దేశభక్తికి నిలువైన విద్యాలయం 1966 లో స్థాపితం అయిన శ్రీరామకృష్ణ విద్యాలయంలో ఈనాటికి ఆవే విలువలతో కూడిన ఆధునిక విద్యను అందిస్తూ ఎంతో సేవాభావంతో ఆనాథ బాలుడికి ఉచిత విద్యను ఇచ్చిన పాఠశాల ప్రశంసనీయం అని ఇక్కడ చదివిన ఎందరో పూర్వ విద్యార్థులు ఇప్పటికి మంచి బుద్దులతో జీవిస్తున్నారని అన్నం శ్రీనివాసరావు కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు, రాయన అచ్యుత్, గుంటి ఆశోక్, పాఠశాల ప్రధానాచార్యులు, కాందిరాజు సంతోష గౌతం పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.




## మంచినీటి సౌకర్యం కల్పించాలి

**- కొండాపురం సీహెచ్‌పీలో ఐఎన్‌టీయూసీ ధర్నా**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 21 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా కొండాపురం సీహెచ్‌పీలో మంచినీటి సౌకర్యం కల్పించాలని, దుమ్ము, ధూళి నివారణకు చర్యలు చేపట్టాలని కోరుతూ ఏరియా ప్రాతినిధ్య సంఘం ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో కార్మికులు శుక్రవారం ధర్నా నిర్వహించారు. అనంతరం డీజీఎం మదన్‌నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐఎన్‌టీయూసీ నాయకులు మాట్లాడుతూ.. మంచినీటి సమస్యను వెంటనే పరిష్కరించకపోతే ఆందోళనలు తప్పవని యాజమాన్యాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఐఎన్‌టీయూసీ వైస్‌ప్రెసిడెంట్ వి.కృష్ణంరాజు, సిల్వేరు గట్టయ్యయాదవ్, జయరాజు, వర్మ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనవర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

**- మణుగూరు ఎంఈవోకు సీఐటీయూ వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 21 :*



మధ్యాహ్న భోజనవర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం మణుగూరు మండల సీఐటీయూ ఆధ్వర్యంలో ఎంఈవో వీరస్వామికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు జిలకర పద్మ, సత్రపల్లి సాంబశివరావు, శైలజ, అరుణ, మునెమ్మ, సీతమ్మ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిరోజు గంట యోగా చేయాలి

**- మణుగూరు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ శివకుమార్**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 21 :*

ప్రతిరోజు ఒక గంట యోగా, వ్యాయామం చేస్తే ఆరోగ్యంగా ఉంటారని, పలు రుగ్మతలు దూరమవుతాయని మణుగూరు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ శివకుమార్ అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు పీహెచ్‌సీ నందు నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. యోగా మానసిక ఒత్తిడిని తగ్గించి మనసుకు ప్రశాంతత చేకూర్చుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నిషాంత్‌రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి ఉద్యోగం అదృష్టం

**- తల్లిదండ్రులను ఏలోటూ రాకుండా చూసుకోవాలి**

**- మణుగూరు ఏరియాలో 12మందికి కారుణ్యనియామక పత్రాలు**

**- ఏరియా ఇన్‌చార్జి జీఎం లక్ష్మిపతిగౌడ్**



*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 21 :*

సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం గొప్ప అదృష్టమని, ప్రత్యక్షంగా సింగరేణి ఉద్యోగులు సంస్థ అభివృద్ధి, పరోక్షంగా రాష్ట్ర ప్రగతికి దోహదపడతారని ఏరియా ఇన్‌చార్జి జీఎం లక్ష్మిపతిగౌడ్ అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఏరియా జీఎం కార్యాలయంలో 12మంది అభ్యర్థులకు కారుణ్యనియామక పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మణుగూరు ఏరియాలో 12మంది అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలను అందజేయడం జరిగిందని, ఇందులో 9మంది యువకులు, ముగ్గురు మహిళలు ఉన్నారని అన్నారు. ఎంతో నిబద్ధతతో ఉద్యోగం చేసి సంస్థ అభివృద్ధికి పాటుపడాలన్నారు. బిడ్డల భవిష్యత్ ముఖ్యమని తల్లిదండ్రులు మీకు ఉద్యోగాలు ఇచ్చి అవకాశం కల్పించరని అన్నారు. తల్లిదండ్రుల గొప్ప మనసును స్ఫూర్తిగా తీసుకొని సక్రమంగా డ్యూటీలు చేసి, రక్షణ, క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ సంస్థ పురోభివృద్ధికి పాటుపడాలన్నారు. తమ ఉజ్వలభవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని, ఇంత గొప్ప అవకాశం కల్పించిన తల్లిదండ్రులను ఏలోటూ రాకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం శ్యామ్‌సుందర్, డీజీఎం(ఐఈడీ) కె.వెంకట్రావు, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డీజీఎం(పర్చేస్) శ్రీనివాసమూర్తి, ఏరియా గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.రాంగోపాల్, వి.కృష్ణంరాజు, పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్, ఎస్టేట్ ఆఫీసర్ బాబుల్‌రాజ్, శ్రీచరిత తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో నూతనోత్సాహం

**- యోగాసనాలు ఆరోగ్యానికి సోపానాలు**

**- అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ఏరియా ఇన్‌చార్జి జీఎం లక్ష్మిపతిగౌడ్**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 21 :*



ప్రతిఒక్క యోగాసనం ఆరోగ్యానికి సోపానమని, యోగా నూతనోత్సాహాన్ని పెంచుతుందని మణుగూరు ఏరియా ఇన్‌చార్జి జీఎం టి.లక్ష్మిపతిగౌడ్ అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఏరియా జీఎం కార్యాలయం ఆవరణలో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రతీ సంవత్సరం సింగరేణి సంస్థ అన్ని ఏరియాల్లో యోగాడేను నిర్వహిస్తుందని, అంతేకాకుండా యోగా సాధనవలన కలిగే ప్రయోజనాలపట్ల ఉద్యోగులకు వారి కుటుంబసభ్యులకు అవగాహన కల్పిస్తుందన్నారు. యోగా సాధన వలన ఎన్నోరకాల జబ్బులు నయం చేసుకోవచ్చునని శాస్త్రీయంగా నిరూపించబడిందన్నారు. యోగా సాధన శారీరక రుగ్మతలన్నింటినీ దూరం చేస్తుందన్నారు. ప్రతీరోజు ఒక గంట సమయాన్ని యోగాకు కేటాయించి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని అన్నారు. తొలుత యోగా ప్రతిజ్ఞ చేయించి యోగాసనాలు వేయించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం శ్యామ్‌సుందర్, డీజీఎం(ఐఈడీ) కె.వెంకట్రావు, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డీజీఎం(పర్చేస్) శ్రీనివాసమూర్తి, ఏరియా గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.రాంగోపాల్, వి.కృష్ణంరాజు, యోగా గురువు సత్యనారాయణ, పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్, ఎస్టేట్ ఆఫీసర్ బాబుల్‌రాజ్, రాంబాబు, శ్రీచరిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పినపాక ఎమ్మెల్యేను పరామర్శించిన పొదెం వీరయ్య

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 21 :*



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాతృమూర్తి పాయం రాములమ్మ ఇటీవల మృతిచెందడంతో జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య శుక్రవారం ఎమ్మెల్యే పాయంను కలిసి పరామర్శించారు. తొలుత రాములమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పనివేళల అమలుపై తనిఖీలు

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 21 :*




సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో కార్పోరేట్ ఇంటర్నల్ ఆడిటింగ్ అధికారి రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం పనివేళలపై తనిఖీలు నిర్వహించారు. ఏరియాలోని జీఎం కార్యాలయ సిబ్బంది రాకపోకలపై నిఘాపెట్టి పనివేళలకు సంబంధించిన వివరాలను తనిఖీ చేసి, ఎంతమంది సకాలంలో వస్తున్నారో, ఎలా విధులు నిర్వహిస్తున్నారో, ఎప్పుడు వెళుతున్నారో తదితర వివరాలను సేకరించినట్లు తెలిసింది.

## బదిలీలు,పదోన్నతులు చేపట్టాలి

**టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పి.గంగరాజు**

**భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జిలతో నిరసన**




*కరకగూడెం,ప్రభాతవార్త:*

గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల బదిలీలు,పదోన్నతులు తక్షణమే చేపట్టాలని కరకగూడెం మండలం చిరుమళ్ల ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పోలెబోయిన గంగరాజు మాట్లాడుతూ..గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని పాఠశాలల్లో తొంబై శాతం మంది ఉపాధ్యాయులు బదిలీలు లేక సంవత్సరాల తరబడి పనిచేస్తూ,ఆరోగ్య,ఇతర అనేక సమస్యలను భరిస్తూ బదిలీల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు.ఇప్పటికైనా అధికారులు బదిలీలు, ప్రమోషన్స్ పూర్తి చేసి గిరిజన విద్యారంగ అభివృద్ధికి కృషిచేయాలని పేర్కొన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పోలెబోయిన గంగరాజు,కరకగూడెం మండల అధ్యక్షులు పూనెం రామారావు,కోటయ్య,సుబ్రమణ్యం,కృష్ణకుమారి,శేఖర్,శోభన్‌బాబు తధితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# దోషులను కఠినంగా శిక్షించాలి: కంచర్ల

## - కాంగ్రెస్ పార్టీ నిరసన

*కొత్తగూడెం, జూన్ 21 - ప్రభాతవార్త:*

నీట్‌యూజీ 2024 పరీక్ష ప్రశ్నాపత్రం లీక్‌పై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లోని అమరవీరుల స్థూపం వద్ద జరిగిన నిరసనలో జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు పాల్గొని మాట్లాడుతూ.... దేశ వ్యాప్తంగా వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న నీట్ యూజీ పరీక్ష 2024 ప్రశ్నాపత్రం లీక్ వ్యవహారం, పరీక్షల్లో భారీ సంఖ్యలో ఒకే రాష్ట్రంలో అధిక సంఖ్యలో టాపర్లు రావడంతో దీనిపై అనుమానాలు మొదలయ్యాయని అనానరు. చివరికి అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో జాతీయ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) దర్యాప్తు చేస్తోందని, బీహార్ రాష్ట్రంలో దళారులు ప్రశ్నాపత్రాన్ని లీకేజీ చేసి అమ్ముకున్నారని దర్యాప్తు సంస్థ తేల్చిందని అన్నారు. నైతిక బాద్యత వహిస్తూ కేంద్ర



విద్యాశాఖా మంత్రి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని, లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ తరపున దేశ వ్యాప్తంగా భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తూము చౌదరి, పెద్దబాబు, కోనేరు సత్యనారాయణ, డాక్టర్ శంకర్ నాయక్, మసూద్, చీకటి కార్తీక్, సుందర్‌లాల్ కోరి, పాల సత్యనారాయణ రెడ్డి, బాల ప్రసాద్, కొంచెం వెంకటేష్, సోమిరెడ్డి, పితాంబరం, నాగిరెడ్డి, రావి రాంబాబు, సుందర్‌రాజ్, మాజీ ఎంపీపీ కేస్లీ, శ్రీనివాసరావు, శ్రీనివాస్‌రెడ్డి, అనీల్, పరమేష్ యాదవ్, మధుసూధన్, పూర్ణ, సూరి తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశాఖకు మంత్రి లేకపోవడమా..?

### - విద్యపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇంత నిర్లక్ష్యమా
### - బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



*కొత్తగూడెం, జూన్ 21 - ప్రభాతవార్త:*


తెలంగాణ రాష్ట్రంలో కీలకమైన విద్యాశాఖను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, వెంటనే విద్యాశాఖకు మంత్రిని నియమించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో జరిగని ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో మద్యం శాఖా మంత్రి ఉన్నారని, మరి విద్యాశాఖా మంత్రి వద్దా అని ప్రశ్నించారు. బడుగు ప్రారంభమైన విద్యాశాఖకు మంత్రిని నియమించకుండా విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు. పుస్తకాలపై గత ముఖ్యమంత్రి పాత్ర విద్యాశాఖ మంత్రి పేరు విద్యార్థులు చూసి చెప్పే వరకు ఇవి బయటకు రాని పరిస్థితి ఉందని, ఈ ఒక్క సంఘటనే పాలకులకు విద్యావ్యవస్థపై ఎంత మక్కువ ఉందో అర్థం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సాయి, మాలోత్ వీరు నాయక్, వంగా రవిశంకర్, వినయ్, సోను తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణిలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



*లక్ష్మీదేవిపల్లి, జూన్ 21 - ప్రభాతవార్త:*

స్థానిక లక్ష్మీదేవిపల్లి త్రివేణి పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు యోగాసనాలు ఆకట్టుకున్నారు. విద్యాసంస్థల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ... యోగా చేయాలన్నది కుల, మత, ప్రాంత బేదాలు లేనిది అని అందుకే యోగాను అంతర్జాతీయ స్థాయిలో వివిధ దేశాలు



ఆచరిస్తున్నాయని, యోగా వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం, జ్ఞాపకశక్తి పెరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ జగదీష్, సీఆర్‌వో మురళీకృష్ణ, ప్రిన్సిపాల్ వైవీ సురేష్, శ్రీనివాస్‌సింగ్, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, యోగా గురువులు నాగేశ్వరరావు, విజయలక్ష్మిలు పాల్గొన్నారు.

## రామచంద్ర కాలేజీలో యోగా దినోత్సవం

*లక్ష్మీదేవిపల్లి, జూన్ 21 - ప్రభాతవార్త:*



అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని స్థానిక రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో యోగాసనాలు చేశారు. ప్రిన్సిపల్ హవీలా యోగాసనాలు ప్రారంభించారు. యోగా గురువు సత్యనారాయణ పాల్గొని విద్యార్థులకు యోగ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మాధవి, శ్రీదేవి, మధు, ఎన్‌సీసీ ఆఫీసర్ రమేష్, వెంకటేశ్వర్లు, మాయా తదితరులు పాల్గొన్నారు.

## కారుణ్య నియామకాలకు ముఖాముఖిలు



*కొత్తగూడెం సింగరేణి, జూన్21 - ప్రభాతవార్త:*

సింగరేణి కారుణ్య నియామకాలకు ఎంపికయిన ఉద్యోగుల వారసులకు అధికారులు ముఖాముఖిలను నిర్వహించారు. కార్పొరేట్ విభాగంలోని పలు డిపార్టుమెంట్లలో విధులు నిర్వహిస్తూ వైద్యపరంగా ఉద్యోగానికి అనర్హులైన (మెడికల్ ఇన్వ్యాలిడేషన్) ఉద్యోగుల వారసులకు శుక్రవారం కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయంలో ఏజీఎం (పర్సనల్) శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ముఖాముఖిలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు వారి వారసులు, పలు విభాగాల అధికారులు, సాక్ష్యుల వివరాలను నమోదు చేశారు. అనంతరం ఏజీఎం మాట్లాడుతు వైద్యపరీక్షలను నిర్వహించిన అనంతరం వారసులకు నియామక పత్రాలను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీజీఎం (సివిల్) రాజశేఖర్, డీజీఎం (ఈఅండ్ఎం) వి.రామకృష్ణ, డీవైపీఎంబి సుశీల్‌కుమార్, డిప్యూటి సూపరింటెండెంట్ శైలజ తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో ఆరోగ్యం

*కొత్తగూడెం, జూన్ 21 - ప్రభాతవార్త:*



యోగాతో మానసిక, శారీరక ఆరోగ్యం లభిస్తుందని, సైకోసోమాటిక్ డిసార్డర్ లాంటి జబ్బులు తగ్గించుకునే అవకాశం ఉందని యోగా గురువులు అన్నారు. శుక్రవారం స్థానిక బస్టాండ్ సమీపంలో ఉన్న ప్రకృతి ఆశ్రమంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న ప్రకృతి ఆశ్రమం గౌరవ అధ్యక్షుడు డాక్టర్ బి.కృష్ణయ్య, గౌరవ సలహాదారు మొక్కల వెంకటయ్యలు మాట్లాడుతూ... యోగాతో అనేక జబ్బులకు పరిష్కారం లభిస్తుందని, ప్రతీ ఒక్కరూ యోగాని తమ జీవన విధానంలో భాగం చేసుకొని రోజులో కొంత సమయాన్ని కేటాయించాలని అన్నారు. అభ్యాసకుల చేత యోగా గురువు శ్రీనివాసరాజు యోగా ప్రోటోకాల్ ప్రకారం ఆసనాలను చేయించారు. ఈ సందర్భంగా ప్రకృతికి తనదైన శైలిలో ప్రత్యేక కార్యక్రమాల ద్వారా సేవ చేస్తూ ఇటీవల తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డును సొంతం చేసుకొని మొక్కల రాజశేఖర్‌ని ఆశ్రమంలో ఘనంగా సన్మానించారు. మొక్కలు నాటారు. కో ఆర్డినేటర్ సుగుణారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సుమిత్రా దేవి, కమలారాణి, రాజేంద్రప్రసాద్, రాజమణి, లక్ష్మి, శారద, ప్రసాద్, ముస్తఫా, పిచ్చయ్య, గడ్డం రాజశేఖర్, వెంకట్, శంకర్, సాగర్, మల్లెల రామనాథం, రమేష్‌బాబు, రాము పాల్గొన్నారు.

## వైద్యకళాశాలలో యోగా డే



*కొత్తగూడెం, జూన్ 21 - ప్రభాతవార్త:*

జిల్లా వైద్య కళాశాలలో ప్రపంచ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఇంచార్జి డీఎంహెచ్‌వో భాస్కర్ నాయక్ పాల్గొని యోగా



ప్రాముఖ్యతను వివరించారు. యోగా శరీరంలో ఆక్సిజన్‌ను మెరుగుపరుస్తుందని, హృదయ స్పందన రేటును పెంచుతుందని, ఇది అధిక హృదయనాళి ఓర్పును కలిగిస్తుందని అన్నారు. ప్రతీ రోజు యోగా చేయడం అలవాటుగా చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సుకృత, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మణ్‌రావు, వైద్యాధికారులు రాజ్‌కుమార్, వెంకటేశ్వర్లు, వనిత, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# ఇది ఆరంభం మాత్రమే... అసలు లక్ష్యం వేరే ఉంది

- కార్యకర్తలు రెట్టించిన ఉత్సాహంతో పనిచేయాలి- మిమ్మల్ని కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత నాది

## - సమిష్టిగా పనిచేద్దాం... తెలంగాణలో బీజేపీ జెండా ఎగురవేద్దాం

- కిషన్ రెడ్డికి కేంద్ర బొగ్గుగనుల శాఖా మంత్రి పదవి కేటాయించడం హర్షణీయం- బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్





పాల్వంచ, జూన్ 21 - ప్రభాతవార్త:
పార్లమెంట్ అసెంబ్లీ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జాతీయ జనతా పార్టీకి పెరిగిన ఓటు బ్యాంకు ఆరంభం మాత్రమే అసలు లక్ష్యం వేరే ఉంది... ఆ లక్ష్యాన్ని సాధించేందుకు ఎట్టి పరిస్థితుల్లో విశ్రమించవద్దని, పోరాటం మనకు కొత్త కాదని, ఎదురీతి ఇవాళ నేర్చుకుంది కాదని, ఖచ్చితంగా ముందడుగు వేద్దామని బీజేపి జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్ అన్నారు. మరింత శక్తిని కూడా తీసుకొని తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో ఖచ్చితంగా బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేద్దామని, ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు రంగాకిరణ్ పిలుపునిచ్చారు. బీజేపీ రాష్ట్ర కమిటీ సూచన మేరకు జిల్లాలోని పాల్వంచ పట్టణంలో పెద్దమ్మతల్లి గుడి వద్ద సాయి గణేష్ ఏసీ ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... మూడోసారి నరేంద్రమోడీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ఏరనరపడటం, తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ 8 పార్లమెంట్ స్థానాలు గెలవడం శుభసూచికం అన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి గెలిచిన కిషన్‌రెడ్డికి కేంద్ర బొగ్గుగనుల శాఖా మంత్రి పదవి కేటాయించడం హర్షనీయం అన్నారు. కరీంనగర్ ఎంపీగా రెండోసారి విజయం సాధించిన బీజేపీ జాతీయ కార్యదర్శి బండి సంజయ్‌కు హోంశాఖ సహాయ మంత్రి హోదా కల్పించడం బాగుందన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి పోలైన ఓట్లు, భవిష్యత్తులో సాధజంచిన లక్ష్యాలను నిర్దేశించుకుంటూ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కేటీపీఎస్ స్క్రాబ్ టెండర్ల అవినీతి, అక్రమాల నిగ్గు తేల్చేవరకు విశ్రమించను

- ప్రజాధనాన్ని కొల్లగొట్టాలని చూస్తే ఉపేక్షించేది లేదు- కేటీపీఎస్‌ను సందర్శించిన ఎమ్మెల్యే కూనంనేని





పాల్వంచ, జూన్ 21 - ప్రభాతవార్త:
కేటీపీఎస్ స్క్రాప్ టెండర్ల అవినీతి అక్రమాల నిగ్గు తేల్చేంతవరకు విశ్రమించనని కొత్తగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఇటీవల కాలంలో కేటీపీఎస్ ఓఅండ్ఎం స్క్రాప్ టెండర్, తరలింపు విషయాల్లో వచ్చిన అవినీతి, ఆరోపణలు నేపద్యంలో శుక్రవారం ఓఅండ్ఎం డీడీ ప్రాంతాన్ని ఆకస్మికంగా సందర్శించారు. అనంతరం సీఈ ఛాంబర్‌లో అధికారులతో భేటీ అయ్యారు. టెండర్ ప్రక్రియ విచారణ కమిటీకి అందించిన నివేదికలు తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కోట్ల రూపాయల విలువైన ప్రజాధనం దుర్వినియోగం అయినాయని వస్తున్న వార్తల నేపద్యంలో సమగ్ర విచారణ చేపట్టి నిజాలను ప్రజల ముందకు ఉంచాలని అనార్నరు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే గత ప్రభుత్వంలో జరిగిన టెండర్ ప్రక్రియపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని అన్నారు. తెలంగాణకు తలమానికంగా ఉన్న కేటీపీఎస్‌లో అవినీతిని సహించేది లేదని అన్నారు. ప్రజాధనాన్ని కొల్లగొట్టాలని చూస్తే సహించమన్నారు. ఈ కార్యక్రమంలో ఓఅండ్ఎం సీఈ, ఎస్ఈ, తహసీల్దార్ వివేక్, మున్సిపల్ కమిషనర్ స్వామి, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, ముత్యాల విశ్వనాథం, అడుసుమల్లి సాయిబాబా, వీసంశెట్టి పూర్ణచందర్‌రావులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజల ఆదరణ మరువలేనిది: ఎమ్మెల్యే కూనంనేని





పాల్వంచ, జూన్ 21 - ప్రభాతవార్త:
నియోజకవర్గంలోని ప్రజల ఆదారణ మరువలేనిదని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని గట్టాయిగూడెం, విద్యుత్ కాలనీ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు నన్ను నమ్మి అసాధారణమైన మెజార్టీ ఇచ్చి శాసన సభ్యుడిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. సంక్షేమ పథకాలను ప్రతీ పేదవాడికి అందించడమే లక్ష్యంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని ప్రతీ వార్డుల్లో ప్రతీ పల్లెలో అంతర్గత రోడ్లు, డ్రైనేజీలు తాగునీరు, సాగునీరు, శాశ్వత పరిష్కారానికి ప్రణాళిక తెప్పించి ఉన్నామని, అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టబోతున్నట్లు తెలిపారు. పలు వార్డుల్లోని ప్రజలు కూనంనేనికి శాలువకప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వివేక్, మున్సిపల్ కమిషనర్ స్వామి, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, ముత్యాల విశ్వనాథం, ఉప్పుశెట్టి రాహుల్, డి.సుధాకర్, కొండ వెంకన్న, పగిడిపల్లి మనోహర్, అన్నారపు వెంకటేశ్వర్లు, ముత్యాల కిరణ్, గిరి, వేములపల్లి శేఖర్, మాజీ సర్పంచ్ భూక్యా విజయ్, మురళి, జకరయ్య, పాషా, దుర్గామహేష్, రాము, నోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన మైనార్టీ నాయకులు



కొత్తగూడెం, జూన్ 21 - ప్రభాతవార్త:
ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును రాష్ట్ర మైనార్టీ నాయకులు, ఉర్దూఘర్ ప్రెసిడెంట్ నయీం ఖురేషి శుక్రవారం ఉదయం మర్యాద పూర్వకంగా కలిశారు. ఉర్దూఘర్ మరమ్మతులు, రెనోవేషన్ కోసం రూ.20 లక్షలు నిధులు కోరుతూ కొత్తగూడెం బోడగుట్ట ఇద్గా వద్ద ఉన్న స్థలాన్ని ఖబరస్తాన్, ముస్లీం స్మశాన వాటికకు కేటాయించాలని కోరారు. జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో గత 50 సంవత్సరాల నుంచి ఒకే ఖబరస్తాన్ శ్మశాన వాటిక ఉన్నప్పటికీ ఖననానికి స్థలం సరిపోవడం లేదని, మరో ఖబరస్తాన్ కేటాయించాలని కోరారు. ఎమ్మెల్యే చొరవ చూపాలని అన్నారు. ఈ కార్యక్రమం లో షరీఫ్, అమీర్ ఖాద్రి, జావీద్ సతే తదితరులు పాల్గొన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ**

## కేటీపీఎస్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవం



పాల్వంచ, జూన్ 21 - ప్రభాతవార్త:
కేటీపీఎస్ 5,6 దశలకు సంబంధించిన కేఎస్‌పీ క్యాంపు కాలనీలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. కేటీపీఎస్ కేఎస్‌పీ క్యాంపు కాలనీలో కాలనీ ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యోగాసనాలు చేశారు. యోగా ట్రైనర్ పి.శిరీష పాల్గొని యోగాసనాలు చేయించారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షురాలు డీఈ హరిత పాల్గొని మాట్లాడుతూ... ప్రతీ రోజు యోగాసనాలు చేయడం వల్ల మంచి ఆరోగ్యంతో పాటు ఆనందంగా జీవించేందుకు దోహదపడుతుందని అన్నారు. అనారోగ్య సమస్యలు దూరమవుతాయని చెప్పారు. ఈ కార్యక్రరమంలో పాల్గొన్న కాలనీ మహిళలకు సీఈ వెంకటేశ్వర్లు అభినందించారు.

## కలెక్టర్‌ను కలిసిన న్యాయవాదులు

కొత్తగూడెం లీగల్, జూన్ 21 - ప్రభాతవార్త:



జిల్లా కలెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన జితేష్ వి పాటిల్‌ను జిల్లా సీనియర్ న్యాయవాదులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో రేపాక వెంకటరత్నం, పలివెల గణేష్‌బాబు, గవర్నమెంట్ ప్లీడర్ ఏపూరి బాబురావు, అనుబ్రోలు రాంప్రససాదరావులు పాల్గొన్నారు.

## యోగాతో మానవునికి సంపూర్ణ జీవనం





కొత్తగూడెం లీగల్, జూన్ 21 - ప్రభాతవార్త:
యోగా భారతీయ రుషులు ప్రపంచానికి, మానవాళికి అందించిన మహావరమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ అన్నారు. ప్రపంచ యోగా దినోతనసవం సందర్భంగా శుక్రవారం జిల్లా కోర్టు ఆవరణలో నిర్వహించిన యోగా శిబిరంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. యోగా ద్వారా మానవుని యొక్క మానసిక శారీరక స్థితిగతులతో సమతుల్యత ఏర్పడుతుందని అన్నారరు. ప్రతీ ఒక్కరూ తమ దినచర్యలో యోగా భాగంగా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గొల్లపూడి భానుమతి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బత్తుల రామారావు, న్యాయమూర్తులు సాయిశ్రీ, శివనాయక్, బార్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, పీపీ పోసాని రాధాకృష్ణమూర్తి, మెండు రాజమల్లు, యోగా మాస్టర్ పిల్లి రాజేశ్వరరావు, న్యాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి రైతుకు రుణమాఫి చేయాలి

**వైరా, జూన్21,ప్రభాతవార్త:**

బ్యాంకులో అప్పు ఉన్న ప్రతి రైతుకు రుణమాఫి చేయాలని, షరతులు పెట్టి రైతులను రుణమాఫి కుదించే ఆలోచన రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని, కౌలు రైతులకు భరోసా గుర్తింపుకార్డులు బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వైరా తహశీల్దార్ కార్యాలయం వద్ద రైతులు ధర్నా నిర్వహించి తహశీల్దార్ శ్రీనివాసరావుకు వినతిపత్రం సమర్పించారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రైతులకు బ్యాంకు వ్యవసాయ రుణాలు రూ.2లక్షలు మాఫి చేస్తామని కాంగ్రేస్ పార్టీ అధినేత రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. కౌలు రైతులకు భరోసా ఇస్తామని హామీ ఎలాంటి మినహాయింపు లేకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు బాండు లేకుండానే గుర్తింపుకార్డులు జారీ చేసి రైతుభరోసా, రైతుభీమా బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింతనిప్పు చలపతిరావు, మేడా శరబంధి తోట నాగేశ్వరరావు, పైడిపల్లి సాంబశివరావు, యనమద్ది రామకృష్ణ, మాడపాటి మల్లికార్జున్, సంక్రాంతి పురుషోత్తం, షేక్ బాబు, ఇమ్మడి సుధీర్, కామినేనఇ రవి, చిత్తారు మురళి, గుమ్మా నర్సింహారావు, తూము సుధాకర్, రోషన్, గట్టమ్మ, నాగరాజు, మైకేల్, శీలం వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మొహిద్దీన్‌కి చిరు సత్కారం

**వైరా, జూన్21,ప్రభాతవార్త:**



టి య ు డ బ్ల్యూ జె, ఐజెయు రాష్ట్ర తృతీయ మహాసభల సందర్భంగా మీడియా కమిటీ కన్వీనర్‌గా నన్న ఐజెయు జాతీయ అధ్యక్షులు మీడియా అకాడమి చైర్మన్ శ్రీనివాసరెడ్డి నూతనంగా రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నికైన విరాహతలి రాంనారాయణ సమక్షంలో డిప్యూటీ సిఎం మల్లు భట్టీవిక్రమార్క చేతుల మీదుగా ఐజెయు జిల్లా నాయకులు మొహిద్దీన్‌ను చిరు సత్కారం చేశారు.

# యోగాతో ఆహ్లాదం ఆరోగ్యం

**వైరా, జూన్21,ప్రభాతవార్త:**

పూర్వకాలంలో మహర్షులు యోగా ధ్యానం ఆచరిసూనత తన శరీరాన్ని




ఆరోగ్యంగా ఆహ్లాదంగా ఉంచుకునేవారని యోగా గురువు అనుమోలు రామచంద్రరావు అన్నారు. నాటి సాంప్రదాయమైన నేటి ఆధునిక యుంలో సగటు మనిషి యోగ ధ్యానం ఒక దివ్య ఔషధంగా ఆచరిస్తున్నారని అన్నారు. ఐదో వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత అధ్యక్షతన అంతర్జాతీయ యోగా దినోత్సవం శుక్రవారం ఐదో వార్డులోని సాయిబాబా మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం 6గంటలకు ఎస్ఎస్‌వై వైరా యోగా సభ్యులు వైరా పురువీధుల్లో మెయిన్‌రోడ్డులో యోగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం సాయిబాబా మందిరంలో జరిగిన యోగా దినోత్సవ కార్యక్రమంలో కౌన్సిలర్ మాదినేని సునీత మాట్లాడుతూ మనసు శరీరం రెండు కలిపి చేసేదే యోగా అంటారని అన్నారు. యోగ చేయడం వలన అన్ని అవయవభాగాలు కదలిక వస్తుందని రక్తప్రసరణ మంచిగా జరుగుతుందని అన్నారు. ఎంత బరువు ఉన్నా నడవలేని స్థితిలో ఉన్నవారు వయస్సుతో సంబంధం లేకుండా కూర్చొని యోగ చేసుకోవచ్చుని ఆమె తెలిపారు. నేటి ఆధునిక యుగంలో ప్రతిఒక్కరూ ఒత్తిడికి లోనవుతూ ప్రశాంతత కోల్పోతున్నారని అనుకోని విధంగా అనేక వ్యాధులకు గురవుతున్నారని, ఇలాంటి సగటు మనిషి మనసు ప్రశాంతత పొందేందుకు శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవాలంటే యోగ తప్పనిసరి అని సునీత తెలిపారు. వక్తలు మాట్లాడుతూ గత పదేళ్ళ క్రితం నుంచి యోగ ధ్యానంపై మోదీ ప్రయోగాత్మకంగా ఈ కార్యక్రమం చేపడుతూ ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడమే కాకుండా ప్రోత్సహిస్తున్నారని యోగ ప్రాముఖ్యతను తెలియజేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగా సభ్యులు బండారుపల్లి భాస్కర్‌రావు, రాయల కృష్ణారావు, చింతోజు నాగేశ్వరరావు, అబ్బూరి రమేష్, చావా శ్రీనివాసరావు, ఆత్మకూరి రంగారావు, కొదుమూరి మమత,రాయల రోజా, రంగా వాసవి, రాయల అన్నపూర్ణ, అనుమోలు కమల, రాయల జగదీశ్, కొదుమూరి గోపాలకృష్ణ, అనుమోలు వెంకటరమణ, లగడపాటి బోస్, అనుమోలు భాస్కర్‌రావు, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# మోటార్ సైకిల్‌ను ఢీకొన్న ఆర్టీసీ బస్సు

**కారేపల్లి, జూన్ 21,, ప్రభాతవార్త :**



మోటార్ సైకిల్‌ను ఆర్టీసీ బస్సు ఢీకొన్న ఘటన సింగరేణి మండలంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్దానికుల తెలిపిన వివరాల ప్రకారం.... ఖమ్మం, వయా , కారేపల్లి ద్వారా మాదారం వెలుతున్న ఆర్టీసీ బస్సు కట్టుగూడెం గ్రామ సమీపంలో ఎదురుగా వస్తున్న మోటార్ సైకిల్‌ని ఢీకొనడంతో మోటార్ సైకిల్ నడుపుతున్న యువకుడికి తీవ్ర గాయాలైయ్యాయి. చికిత్స నిమిత్తం కారేపల్లి హాస్పిటల్‌కి తరలించారు. గాయల పాలైన యువకుడు గుంపెళ్ళగూడెం గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించినట్లు స్దానికులు తెలిపారు. స్దానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో రంగంలోకి దిగిన పోలీసులు ఆర్టీసీ బస్సును అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపింది.

# దేవాలయానికి వాటర్ ప్రిజ్జ్ వితరణ



**కారేపల్లి, జూన్ 21, ప్రభాతవార్త :**

కారేపల్లి మండలం కొత్తూరుతండాలో కొలువుదీరిన శ్రీ సీతరామచంద్రస్వామి దేవాలయానికి శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందుకు చెందిన కనకం శంకర్, రమ్య దంపతులు రూ. 35వేలు విలువ



గల వాటర్ ప్రిజ్జ్ వితరణగా అందజేశారు. ఈ సందర్బంగా ఆలయ అర్చకులు రవీందర్, సురేష్ స్వామిజీలు శంకర్, రమ్య దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా మండల ఇన్‌చార్జీ ఈవో వేణుగోపాలచార్యులు మాట్లాడుతూ... దేవాలయానికి ప్రిజ్జ్ వితరణ గావించిన శంకర్, రమ్య దంపతులను అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రవీందర్, సురేష్, స్వామిజీలతో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను కలిసిన పగడాల మంజుల



**కారేపల్లి, జూన్ 21, ప్రభాతవార్త :**

టీపీసీసీ మహిళా ఉపాధ్యక్ష/రాలు పగడాల మంజుల శుక్రవారం ఖమ్మం జిల్లా కలెక్టర్‌ను కలిశారు. ఇటీవల ఖమ్మం బదిలీపై వచ్చిన కలెక్టర్ ముజామ్ముల్ ఖాన్‌ను వైరా శాసన సభ్యులు మాలోత్ రాందాసు నాయక్‌తో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం కటెక్టర్ పుట్టినరోజు కావడంతో ప్రత్యేకమైన శుభాకాంక్షలు తెలిపి సింగరేణి మండలలోని పలు సమస్యలను వివరించారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# అధ్వాన్నంగా మారిన రహదారి మార్గం డోలమైట్ యాజమాన్యం పట్టించుకోరా...?



**కారేపలి, జూన్ 21, ప్రభాతవార్త :**

సింగరేణి మండలం కొత్తతండా గ్రామ శివారు డోలమైట్ టౌన్‌షిప్ ఎదురుగా రహదారి మార్గం లోతైన గుంటలు ఏర్పడి అధ్యాన్నంగామారిన ఇటు పంచాయితీ... అటు డోలమైట్ యాజమాన్యం పట్టించుకోకపోవడంతో ప్రస్తుత వర్షాకాలంలో వరదమయంగామారింది. వివరాల్లోకి వెళితే.... కొత్తతండా గ్రామ సమీపంలో గల ప్రధాన రహదారి మార్గం వర్షాల ప్రభావంతో లోతైన గుంటలు ఏర్పడి వాహనాలకు, ప్రజలకు ఇబ్బందికరంగా మారింది. వర్షాకాలం వచ్చిందంటే 2పర్లాంగుల దారి మార్గం పాదచారులకు సైతం నడవడానికి కష్టతరంగా మారుతుంది. ప్రతినిత్యం డోలమైట్ అధికారులు ఈ రహదారి మార్గాన్ని చూస్తున్న పట్టించుకోకపోవడం విస్మయం కలిగిస్తుంది. కొత్తతండా చిన్న గ్రామ పంచాయితీ కావటంతో పాటు సరైన నిధులు రాకపోవడంతో గ్రామ పంచాయితీ మరమ్మత్తులు చేపట్టడం లేదు. సామాజిక బాధ్యత కార్యక్రమం కింద అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలుపుతున్న డోలమైట్ యాజమాన్యంకు 2పర్లాంగుల రహదారి కనిపించకపోవడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా స్వల్ప రహదారి మార్గాన్ని శాశ్వత మరమ్మత్తులు చేపట్టే విధంగా గ్రామ పంచాయితీ లేదా డోలమైట్ యాజమాన్యం చేపట్టాలని స్దానిక గ్రామస్తులు కోరుతున్నారు.

# తండ్రికి తలకొరివి పెట్టిన కుమార్తె



**కారేపల్లి, జూన్ 21,, ప్రభాతవార్త :**

మరణించిన వ్యక్తికి కొడుకులు లేకపోవడంతో కూతురే తండ్రికి తలకొరివి పెట్టిన ఘటన కారేపల్లి మండలంలో చోటుచేసుకుంది. గ్రామ్తులు తెలిపిన వివరాల ప్రకారం... కారేపల్లి మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన బొల్లి నగేష్ (50) కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం ఇంటి వద్ద మృతి చెందారు. అయితే మృతుడికి కుమారులు లేకపోవడంతో ఉన్న ఇద్దరు కుమార్తెలలో పెద్ద కుమార్తె రజిత తండ్రికి తలకొరివి పెట్టింది. నగేష్ భార్య సావిత్రి చిన్న కూతురు నిరోష, తండ్రికి తలకొరివి పెట్టిన పెద్ద కూతురు రజితలు మృతుడి శవంపై పడి ఏడుస్తున్న తీరు అక్కడున్న వారందరినీ కంటతడి పెట్టించింది. కాగా తండ్రి శవానికి కూతురు తలకొరివి పెడుతున్న దృశ్యాన్ని చూసి అక్కడ ఉన్న వారంతా చలించిపోయారు. నగేష్ మృతితో సీతారాంపురం విషాదఛాయలు అలుముకున్నాయి.

## నాగలిపట్టి ఏరువాక ప్రారంభించిన ఎమ్మెల్యే





*సత్తుపల్లి, జూన్ 21, ప్రభాతవార్త:*

సత్తుపల్లి మండలం, బేతుపల్లి గ్రామంలో ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ ఏరువాక పౌర్ణమి సందర్భంగా

శుక్రవారం దుక్కిటెద్దులకు పసుపు కుంకుమలు పెట్టి నాగలిని పట్టి పొలం దున్నారు. ప్రతి సంవత్సరం జేష్ఠపౌర్ణమి నాడు ఏరువాక పండుగను రైతులందరూ జరుపుకుంటారని ఈ సందర్భంగా నాగలికి ఎద్దులను కట్టి దుక్కిదున్నే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రాఘమయి ఈ సందర్భంగా ప్రారంభించడం జరిగింది. రైతులందరికీ ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపి ఆదర్శ రైతులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ ఏరువాక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఎడ్లకు, నాగలి, ఇతర వ్యవసాయ పనుముట్లకు పసుపు, కుంకమ,పూలు, దూప దీపాలతో వాటిని పూజించి ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పుష్కలంగా పండాలని ఈ పౌర్ణమి రోజున రైతులందరూ సంతోషంగా వ్యవసాయ పనులు ప్రారంభిస్తారని ఎమ్మెల్యే రాఘమయి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15వ తేదీలోపు రైతులకు రూ. 2 లక్షల రుణ మాఫీ చేసి తీరడం జరుగుతుందని ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ అన్నారు. ఈ సందర్భంగా ఆదర్శ రైతులైన గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పాకాలపాటి శ్రీనివాసరావు, దొడ్డా శ్రీనివాసరావు తదితర రైతులను శాలువాలు కప్పి ఎమ్మెల్యే సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్, ఏడిఏ యు. నర్సింహారావు, వ్యవసాయశాఖ అధికారి శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు చల్లగుళ్ల నర్సింహారావు, సొసైటీ ఉపాధ్యక్షులు గాదె చెన్నారావు, పింగలి శామ్యుల్, ఉడతనేని అప్పారావు, ఇమ్మిడి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా జడ్జి రాజ్‌గోపాల్‌ను సన్మానించిన ఆర్యవైశ్య సంఘం

*సత్తుపల్లి, జూన్ 21, ప్రభాతవార్త:*



సత్తుపల్లి కోర్టు ప్రాంగణాన్ని పరిశీలించడానికి వచ్చిన ఖమ్మం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. రాజ్‌గోపాల్‌ను పట్టణంలోని ఆర్యవైశ్య,వాసవిక్లబ్ క్లబ్ సత్తుపల్లి గ్రేటర్‌లు శుక్రవారం మర్యాధపూర్వకంగా కలిసి శాలువాలతో ఆయనను ఘనంగా సన్మానించారు. జిల్లా జెడ్జి రాజ్‌గోపాల్‌ను సన్మానించిన వారిలో సత్తుపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వందనపు సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది సోమిశెట్టి శ్రీధర్, వాసవి క్లబ్ సత్తుపల్లి గ్రేటర్ అధ్యక్షులు పసుమర్తి గోపాల్‌రావు, వాసవిక్లబ్ సత్తుపల్లి గ్రేటర్ రీజనల్ చైర్మన్ అత్తులూరి పురుషోత్తంలు జిల్లా జడ్జిని

ఘనంగా సన్మానించారు. వీరితో పాటు జోన్ చైర్మన్ పోకూరి కృష్ణ ప్రసాద్, వాసవిక్లబ్ సభ్యులు రతికంటి సత్యంబాబు,

వట్టిపల్లి ఆదినారాయణ, అడపా సత్యనారాయణ, పెనుగొండ రమేష్, గుడిమెట్ల రామకృష్ణ, గుండు ఉమా మహేశ్వరరావు, న్యాయవాది ధారా శ్రీనివాసరావు, వనమా రమేష్ తదితరులు సన్మానించిన వారిలో ఉన్నారు.

## కిష్టారం ఓసీ సమీపంలో రోడ్డు ప్రమాద నివారణ చర్యలు

*సత్తుపల్లి, జూన్ 21, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని కిష్టారం ఓసీ గని సమీపంలో ప్రధాన రహదారిమీద ఇటీవల పలు ప్రమాదాలు జరుగుతున్న దృష్ట్యా శుక్రవారం ఆర్అండ్‌బి శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. ఈ రోడ్డు మార్గంలో రబ్బర్ స్టిప్స్ ఏర్పాటు చేసి వచ్చే పోయే వాహనదారులకు రక్షణ సూచికలను ఏర్పాటు చేయడం జరిగింది. ఖమ్మం టూ రాజమండ్రి వపుగా వెళ్లే ప్రధాన హైవే రోడ్డు కావడం వల్ల నిత్యం వాహనాలు రద్దీగా తిరుగుతుంటాయి. వాహనదారులకు ఏ విధమైన ప్రమాదాలు జరగకుండా అధికారులు ఏర్పాటు చేసిన రక్షణ సూచికలను గమనించి తమ గమ్యాలకు సురక్షితంగా చేరుకోవాలని ప్రాజెక్టు అధికారి నర్సింహారావు వాహనదారులకు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌బి ఏఈ నాగేశ్వరరావు, సింగరేణి సివిల్ ఇంజనీర్ రవి కుమార్, సివిల్ సూపర్‌వైజర్ రవీంధర్ తదితరులు పాల్గొన్నారు.

## మంచి నీటి కొరత నుండి కాపాడండి

### - పుల్లయ్య బంజర్ బిసి కాలనీ వాసుల ఆవేదన



*కల్లూరు, జూన్ 21, ప్రభాతవార్త*

తమను మంచి నీటి కొరత నుండి కాపాడాలని కోరుతూ పుల్లయ్య బంజర్ బిసి కాలనీ వాసుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పుల్లయ్య బంజర గ్రామ పంచాయితీ పరిధిలోని బిసి కాలనీలో చేతి పంపులు పనిచేయక మిషన్ భగీరథ నీళ్ళు రాక, సుమారు ఒక కిలోమీటర్ దూరం వెళ్ళి నీళ్ళు తెచ్చుకోవడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తూ శుక్రవారం మహిళలు ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. కనీసం మూడు చేతి పంపులైనా బాగు చేయాలని కోరుకుం టున్నారు. ఈ సమస్యను గ్రామ సెక్రటరీకి చరవాణి ద్వారా వివరణ కోరగా, రెండు మూడు రోజుల్లో మిషన్ భగీరథ నీళ్ళు వస్తాయని వివరణ ఇచ్చారు.

## కల్లూరులో ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి

*కల్లూరు, జూన్ 21, ప్రభాతవార్త*



తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతిని శుక్రవారం కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు, మట్టా యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పించారు. మా వనరులు మాకున్నాయి.. మా వనరులపై మాకు అధికారం కావాలి, యాచక దశ నుంచి శాసక దశకు తెలంగాణ రావాలి, మా తెలంగాణ మాగ్గావాలి అని ప్రొఫెసర్ జయశంకర్ సార్ మాటలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో యాసా శ్రీకాంత్, బొల్లం ఉపేందర్ గౌడ్, మేకల సాంబశివరావు (కాంగ్రెస్ సాంబ), బొడ్డు తిరుపతిరావు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాగమయి పరామర్శ

*కల్లూరు, ప్రభాతవార్త*



కల్లూరు మండల పరిధిలోని ఖాన్‌ఖాన్‌పేట కాంగ్రెస్ నాయకులు రాజబోయిన శ్రీను అల్లుడు తోట ప్రవీణ్ ఇటీవల మృతిచెందారు. ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శుక్రవారం వారి కుటుంబ సభ్యులను కలుసుకుని ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పసుమర్తి చందర్‌రావు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మల చిత్రపటానికి పాలాభిషేకం

### - పాలాభిషేకంలో పాల్గొన్న కాంగ్రెస్, టిడిపి నాయకులు



*కల్లూరు, జూన్ 21, ప్రభాతవార్త*

నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవేకు మండల పరిధి లింగాల గ్రామం వద్ద ఎగ్జిట్ మంజూరు చేయటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చందర్‌రావు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్‌రావు మాట్లాడుతూ వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఎమ్మెల్యే రాగమయి విశేషమైన కృషితో కల్లూరుకు ఎగ్జిట్ రావడం జరిగిందని, ముఖ్యంగా మంత్రి తుమ్మల కృషి సేవలను కొనియాడారు. ఈ ఎగ్జిట్ వలన లింగాల, వాచ్యా నాయక్ తండా గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు ఏనుగు సత్యంబాబు, మచ్చా వెంకటేశ్వరరావు, భాగం ప్రభాకర్ చౌదరి, తాళ్ళ వెంకటి, దేవరపల్లి వెంకటేశ్వరరావు, కొండపల్లి శ్రీమన్నారాయణ, బైర్ల కాంతారావు, యాసా శ్రీకాంత్, టిడిపి నాయకులు పోట్రు సత్యం, కాకర్ల రంగారావు, కుంచాల గురవయ్య, మేకల సాంబశివరావు పాల్గొన్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

*తల్లాడ, జూన్ 21, ప్రభాతవార్త*



ద్విచక్ర వాహనంపై వెళుతున్న వ్యక్తి గేదెను ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. అన్నారుగూడెం సమీపంలో శుక్రవారం రాత్రి తల్లాడ - అన్నారుగూడెం గ్రామాల మధ్య ద్విచక్ర వాహనంపై వెళుతున్న గుర్తు తెలియని వ్యక్తి చీకట్లో గేదెను తప్పించబోయి ద్విచక్ర వాహనం అదుపుతప్పి క్రింద పడటంలో తీవ్ర గాయాలు కాగా, ఆ వ్యక్తి పరిస్థితి విషమంగా మారడంతో ఖమ్మం ఆసుపత్రికి తరలించారు.. గేదెకు కూడా తీవ్ర గాయాలయ్యాయి. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు, ఇతన్నిది బోనకల్ మండలం కలకోట అని, తోటపల్లి జార్జి (35)గా గుర్తించారు.

## మానవ సంబంధాలను దెబ్బతీస్తున్న కేంద్ర ప్రభుత్వం

*తల్లాడ, జూన్ 21, ప్రభాతవార్త*



నరేంద్ర మోడి ప్రభుత్వం కులాలకి, మతాలకి మధ్య రాజకీయ విద్వేషాలు రెచ్చగొడుతూ రాజకీయాలు చేస్తూ ప్రజల మధ్య మానవ సంబంధాలను దెబ్బతీసే విధంగా ఉందని మల్లెంపాటి వీరభద్రరావు, మాచర్ల భారతిలు అన్నారు. శుక్రవారం నిర్వహించిన భారత కమ్యూనిస్టు మార్క్సిస్టు రాజకీయ శిక్షణా తరగతుల్లో వారు మాట్లాడుతూ ఎవరైనా కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిన సమయంలో దెబ్బతీసే విధంగా ఉన్నాయన్నారు. అంతేకాకుండా ఎవరైనా ప్రస్తుత కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిన సమయంలో వారిపై వివిధ రకాల కేసులతో వారిని వేధించి వారి యొక్క మనోధైర్యాన్ని కోల్పోయే విధంగా ప్రభావితం చేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ఆలోచించుకోదుగా సమయం దానికి కారణం కేంద్రంలో వారికి 400 మెజార్టి వస్తుందని అహంకారిత ప్రచారం చేశారు. కానీ ఇప్పుడు ఏం జరిగింది అనేది ఒకసారి ఆలోచించుకుని ప్రజల పక్షాన ఆలోచించి ప్రజలు పచ్చగా ఉండాలనేది సిపిఎం పార్టీ కోరుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటి సభ్యులు శీలం సత్యనారాయణరెడ్డి, శీలం ఫకీరమ్మ, పులి కృష్ణయ్య, నల్లమోతు మోహన్ రావు, సత్తెనపల్లి నరేష్, మస్తాన్, కళ్యాణపు కృష్ణయ్య పాల్గొన్నారు.

## రమేష్ స్కై స్కూల్లో యోగా దినోత్సవం

*పెనుబల్లి, జూన్ 21, ప్రభాతవార్త*




అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రమేష్ స్కై స్కూల్లో యోగా దినోత్సవాన్ని శుక్రవారం మొక్కలు నాటటంతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆది యోగ పరమేశ్వర యోగా అకాడమీ ఇండియన్ యోగా థెరపిస్ట్ అసోసియేషన్ తెలంగాణ యోగా టీచర్ సీహెచ్. రామకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులకు యోగా ప్రాముఖ్యతను గురించి తెలియజేసి, విద్యార్థులను యోగాసనాలు వేయించి వాటి ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం స్కూల్ డైరెక్టర్ కురివేటి రమేష్‌బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి యోగా సాధాన చేసి మానసిక ఒత్తిడిని అధిగమించి ఏకాగ్రతతో చదువులో రాణించలని, ఉన్నత ఆరోగ్య స్థితిని పొందాలని వివరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ లలితా భవాని, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు, యోగా బృందం తదితరులు పాల్గొన్నారు.

### ఆర్అండ్‌బి సబ్‌డివిజన్ కార్యాలయంగా మారనున్న

# నేలకొండపల్లి ఆర్అండ్‌బి అతిథిగృహం



*నేలకొండపల్లి, జూన్ 21 (ప్రభాతవార్త):*
నిజామ్ ప్రభుత్వ హయాంలో నేలకొండపల్లిలో నిర్మితమైన అతిపురాతన ఆర్అండ్‌బి అతిథిగృహం కొత్తరూపం సంతరించుకోనున్నది. ఇక్కడి ఆర్అండ్‌బి అతిథిగృహంను ఆర్అండ్‌బి (రహదారులు, భవనాలశాఖ) సబ్‌డివిజన్ కార్యాలయంగా సంభందిత ఉన్నతాధికారులు మార్చనున్నారు. ఇందు కోసం ఏర్పాట్లు జరుగుతోన్నాయి. ప్రస్తుతం కూసుమంచిలో ఉన్న ఆర్అండ్‌బి సబ్‌డివిజన్ కార్యాలయంను పరిపాలనా సౌలభ్యం కోసం నేలకొండపల్లిలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న పాత ఆర్అండ్‌బి అతిథిగృహంకు అధికారులు మార్చనున్నారు. ఇందుకోసం ఫర్నీచర్ తదితర సామాగ్రిని తరలించే ఏర్పాట్లు జరుగుతున్నాయి. గత రెండేళ్ళ క్రితమే నేలకొండపల్లి లోని ఆర్అండ్‌బి అతిథిగృహంను సబ్‌డివిజన్ కార్యాలయంగా మార్చాలని సంభందిత శాఖఉన్నతాధికారులు నిధులు కేటాయించినప్పటికి ఎందువల్లనో, ఏమో కానీ ఆప్రక్రియకు అప్పట్లో కొంత ప్రతిష్ఠంభన కల్గింది. తిరిగి ప్రస్తుతం ఇక్కడి పాత ఆర్అండ్‌బి అతిథిగృహంను ఆర్అండ్‌బి సబ్‌డివిజన్ కార్యాలయంగా కార్యరూపం దాల్చుతోంది. నేలకొండపల్లి నందు ఆర్అండ్‌బి సబ్‌డివిజన్‌కార్యాలయం ఉంటే దీని పరిధిలో నేలకొండపల్లి, కూసుమంచి, ముదిగొండ మండలాలకు అనువుగా, పరిపాలనా సౌలభ్యంగా ఉంటుంది. ఇక్కడి ఆర్అండ్‌బి సబ్‌డివిజన్‌లో ఖాళీగా ఉన్న డిఇ, ఏఇ పోస్టులను భర్తీ చేయాల్సి ఉంది. అలాగే, ఇక్కడి పాత ఆర్అండ్‌బి అతిథిగృహం కార్యాలయంగా మారుతున్న తరుణంలో ఈ పాతభవనానికి విద్యుత్ బకాయిలు చెల్లించి, తిరిగి విద్యుత్‌ను పునరుద్దరణ చేపట్టాల్సి ఉంది. ప్రస్తుతం నేలకొండపల్లి మండలానికి కూసుమంచి ఏఈ దేవేందర్ ఇంచార్జ్‌గా వ్యవహరిస్తోన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## బిజేపి బలోపేతం కోసం కార్యకర్తలు కృషి చేయాలి



*నేలకొండపల్లి, జూన్ 21 (ప్రభాతవార్త):*
బిజేపి పార్టీ బలోపేతం కోస ం పార్టీ శ్రేణులు కష్టపడి పని చేయాలని నేలకొండపల్లి మండల బిజేపి పార్టీ ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్ పిలుపు నిచ్చారు. ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకుడు డాక్టర్ కేశవబలరామ్ హెగ్డేవార్ వర్థంతిని పురస్కరించుకుని శుక్రవారం కొత్తకొత్తూరు గ్రామం నందు బిజేపి మండల ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో వర్థంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెగ్డేవార్ చిత్రపటంకు ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజేపి మండల నాయకులు మూడు రమేష్, బొమ్మ వెంకటేశ్వర్లు, జడ కోటేశ్వరరావు, బిజేపియువమోర్చా నాయకులు కందరబోయిన గోపి, దేశబోయిన వేణుబాబు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా యోగా దినోత్సవం

*నేలకొండపల్లి, జూన్ 21 (ప్రభాతవార్త):*



సంపూర్ణ ఆరోగ్యానికి యోగా ఎంతో అవసరమని నేలకొండపల్లి మండల బిజేపి ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్ వెల్లడించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవంను పురస్కరించుకుని శుక్రవారం కొత్తకొత్తూరు గ్రామం నందు బిజేపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజేపి మండల నాయకులు నాగేశ్వరరావు, మూడు రమేష్, బొమ్మ వెంకటేశ్వర్లు, జడ కోటేశ్వరరావు, బిజేపి యువమోర్చా నాయకులు కందరబోయిన గోపి, దేశబోయిన వేణుబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జయశంకర్ వర్థంతి

*మణుగూరు, (ప్రభాతవార్త, జూన్ 21 ):*
సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీ జయశంకర్‌సార్‌భవన్ టీబీజీకేఎస్ కార్యాలయంలో శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్‌సార్ వర్థంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత టీబీజీకేఎస్ బ్రాంచి నాయకులు ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇన్‌చార్జి నాగెల్లి వెంకటేశ్వర్లు, కొత్తగట్టు రామాచారి, ఇజ్రాయిల్, పవన్‌కుమార్, రాజ్‌కుమార్, నాగేశ్వరరావు, ఇమ్రాన్, నరేంద్రకుమార్, మస్తాన్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యులకు ప్రభుత్వ గుర్తింపుతో పాటు శిక్షణ ఇవ్వాలి



*నేలకొండపల్లి, జూన్ 21 (ప్రభాతవార్త):*
గ్రామీణ వైద్యులకు ప్రభుత్వ గుర్తింపుతో పాటు శిక్షణ ఇవ్వాలని గ్రామీణ వైద్యుల సహాయక సంఘం జిల్లా అధ్యక్షుడు బి.వెంకటేశ్వర్లు, కార్యదర్శి వీరాచారీ డిమాండ్ చేసారు. గ్రామీణ వైద్యుల పైన జరుగుతున్న దాడులు, వేధింపులను ప్రభుత్వం వెంటనే నిల్పివేయాలని వారు చెప్పారు. శుక్రవారం నేలకొండపల్లి నందు గ్రామీణ వైద్యుల సహాయక సంఘం మండల కమిటీ సమావేశం జరిగింది ఈ సమావేశంలో బి.వెంకటేశ్వర్లు, వీరాచారీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో గ్రామీణ వైద్యులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రాథమిక వైద్య సేవలను గత 30ఏళ్ళుగా అందిస్తూ జీవిస్తున్నారని వారు చెప్పారు. ఎంతో అనుభవంతో గ్రామీణ వైదులు ప్రజలకు సహాయపడుతూ వైద్య సేవలను చేస్తున్నారని వారు చెప్పారు. గ్రామీణ వైద్యులను ఇప్పటికిప్పుడే వైద్య సేవలను నిలిపివేయమని చెప్పడం ఎంత వరకు సమంజసమని వారు ప్రశ్నించారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 420 జీవో ద్వారా 70శాతం మంది గ్రామీణ వైద్యులకు పారా మెడికల్ ప్రభుత్వ ఆసుపత్రి శిక్షణ ఇచ్చారని వారు చెప్పారు. మిగిలిన 30శాతం మందికి ట్రైనింగ్ పూర్తి కావలసి ఉందన్నారు. దీనిని ప్రస్తుత రాష్ట్ర కాంగ్రేస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో కూడా పెట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని సంఘం నాయకులు కల్సి తమ సమస్యలను వివరించినట్లు వారు చెప్పారు. గత మేనెలలో జరిగిన గ్రామీణ వైద్యుల సహాయక సంఘం మహసభలో రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారానికి హమీ ఇచ్చారని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సహాయక సంఘం అధ్యక్షుడు షేక్.మొహిన్‌మియా, కార్యదర్శి గజ్జెల రవికుమార్, మండల కార్యవర్గసభ్యులు, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## ఆరోగ్యంగా జీవించడానికి యోగా దోహదం

*కామేపల్లి, జూన్ 21 (ప్రభాతవార్త):*
ఆరోగ్యంగా జీవించడానికి యోగా ప్రజలకు ముఖ్యంగా రోగులకు ఎంతగానో ఉపయోగపడుతుందని డాక్టర్ ఎన్.చందన, ఎంపీడీవో జి.రవీందర్,ఏపీవో అద్దంకి శ్రీరాణి,మిషన్‌భగీరథ ఇంట్రా విభాగం ఏఈఈ బండి సతీష్ అన్నారు. రైతు వేదిక సమావేశ మందిరంలో శుక్రవారం ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ దైనందిన జీవితంలో యోగా విశిష్టతను వివరించారు.యోగా ద్వారా తమ ఆరోగ్యాన్ని ఏలా కాపాడుకోవాలో వివరించారు.కొన్ని యోగా వ్యాయామాలు ఏలా చేయాలో కూడా వివరించడం జరిగింది.104 ఫార్మాసిస్ట్ కొత్తపల్లి కృష్ణారావు అనులోమ విలోమ ప్రాణాయామం ఏలా చేయాలో వివరించారు.యోగా,ప్రాణాయామం ద్వారా దీర్ఘకాలిక రుగ్మతలను అదుపులో ఉంచుకోవచ్చని అన్నారు.

## నేడు పండితాపురం పశువుల సంత వేలం

*కామేపల్లి, జూన్ 21 (ప్రభాతవార్త):*
కామేపల్లి మండలం కొమ్మినేపల్లి పంచాయితీ పరిధిలోని పండితాపురం శ్రీ కృష్ణప్రసాద్ పశువుల వారాంతపు సంత బహిరంగ వేలంను శనివారం ఉదయం 11 గంటలకు సంత భవనంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో, పంచాయితీ స్పెషలాఫీసర్ జి.రవీందర్, పంచాయితీ కార్యదర్శి గుగులోత్ నెహ్రూ శుక్రవారం తెలిపారు.వచ్చే ఏడాది మార్చి 31వరకు కాలపరిమితితో నిర్వహించే వేలంలో పీసా చట్టం ప్రకారం జీపీ పరిధిలోని ఎస్టీలు మాత్రమే అర్హులని పేర్కొన్నారు.రూ.30లక్షల ధరావతు, రూ.5లక్షల సాల్వెన్సీ లేదా డీడీ రూపంలో చెల్లించి వేలంలో పాల్గొనాలని వారు కోరారు.కనీస మద్దతు ధర రాకపోవడంతో గురువారం నిర్వహించిన సంత బహిరంగవేలం పాటను అధికారులు వాయిదా వేసిన విషయం పాఠకులకు విధితమే.దీంతో తిరిగి సంత వేలంను అధికారులు నిర్వహించనున్నారు.వేలం నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేశారు.

## నేటి మంత్రి పొంగులేటి పర్యటనను జయప్రదం చేయండి

*నేలకొండపల్లి, జూన్ 21 (ప్రభాతవార్త):*
ఈ నెల 22వ తేదీన రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేలకొండపల్లి మండలంలో జరుపనున్న పర్యటనను జయప్రదం చేయాలని నేలకొండపల్లి మండల కాంగ్రేస్ నాయకుడు వెన్నపూసల సీతారాములు పిలుపు నిచ్చారు. శుక్రవారం నేలకొండపల్లి నందు స్థానిక విలేకరులతో వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ ఉదయం 10గంటలకు మూటాపురం, గంటలు 10.30 నిమిషాలకు శంకరగిరితండా, 11గంటలకు రాజేశ్వరపురం, గంటలు 11.30 నిమిషాలకు అమ్మగూడెం, మధ్యాహ్నం 12గంటలకు కొరట్లగూడెం, గంటలు 12.30 నిమిషాలకు కోనాయిగూడెం, మధ్యాహ్నం 1గంటకు ఆరెగూడెం, మధ్యాహ్నం గంటలు 1.30 నిమిషాలకు ఆచార్లగూడెం, మధ్యాహ్నం 2గంటలకు బోదులబండ, గంటలు 2.30నిమిషాలకు మండ్రాజుపల్లి గ్రామాలలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటిస్తారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమం లో కాంగ్రేస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## యోగా వలన మానసిక ప్రశాంతత కల్గుతుంది



*నేలకొండపల్లి, జూన్ 21 (ప్రభాతవార్త):*
ప్రతి రోజు యోగా చేయడం వలన మానసిక ప్రశాంత కలగడంతో పాటు ఆరోగ్యం కూడా బాగుంటుందని నేలకొండపల్లి సిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ కే.రాజేష్, స్థానిక పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ రచ్చ శ్రావణ్‌కుమార్ వెల్లడించారు. నిత్య జీవితంలో యోగా ఎంతో ఉపయోగపడుతుందని వారు చెప్పారు. మానసిక వ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చునని వారు చెప్పారు. అంతర్జాతీయ యోగా దినోత్సవంను పురస్కరించుకుని శుక్రవారం నేలకొండపల్లి సామాజిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణ నందు రోగులకు, విద్యార్థులకు, వైద్య సిబ్బందికి యోగా అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. అందరి చేత యోగా కార్యక్రమాలను చేయించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ఎస్ నాగమణి, డాక్టర్ రాధాసుధ, హస్పిటల్ వైద్య సిబ్బంది ల్యాబ్‌టెక్నీషియన్ ఈగ అనీల్‌కుమార్, హెచ్‌ఈవోలు వీరన్న, చంద్రశేఖరరావు, పిహెచ్‌ఎన్ డి.తిరుమలమ్మ, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు కలెక్టర్ భరోసా



## దివ్యాంగులను అక్కున చేర్చుకున్న కలెక్టర్

## సమస్యల పరిష్కారానికి హామీ

ఖమ్మం, జూన్ 21, ప్రభాతవార్త: నూతన జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ దివ్యాంగులకు భరోసా వారి సమస్యలను విని వాటి పరిష్కారానికి వెంటనే కార్యచరణ చేపట్టారు. వారితో సరదాగా కాసేపు ముచ్చటించి వారిని ఆప్యాయంగా పలకరించారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ దివ్యాంగుల సంఘం అధ్యక్షులు కుంచం ఉప్పలయ్య ఆధ్వర్యంలో దివ్యాంగులు జిల్లాకి నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ముజామ్మిల్‌ఖాన్‌ని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. దివ్యాంగులను చూసిన వెంటనే కలెక్టర్ వారితో కలిసి క్రింద కూర్చొని అప్యాయంగా పలకరించి వారి సమస్యలు తెలుసుకున్నారు. కలెక్టరేట్‌లో 2వఫ్లోర్‌లో ఉన్న దివ్యాంగుల వెల్ఫేర్ కార్యాలయాన్ని గ్రౌండ్ ఫ్లోర్‌కు మార్చాలని విజ్ఞప్తి చేయడంతో వెంటనే కలెక్టర్ వారికి హామీ ఇస్తూ వారం రోజుల్లోగా మీ సమస్యలను పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు. 2016 సంవత్సరం నుండి దివ్యాంగుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాల నోటిఫికేషన్ ఆగినందున వాటిని పరిష్కరించాలని విజ్ఞప్తి చేయడంతో నోటిఫికేషన్ రిలీజ్ చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. దివ్యాంగుల హాస్టల్ వసతి గృహం ప్రక్కన కుక్కల కేర్ ఉండటం వల్ల ఎంతో ఇబ్బందికరంగా ఉందని, నూతన దివ్యాంగుల భవనం ఇతర జిల్లాల్లో మాదిరిగా దివ్యాంగుల భవనాన్ని ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సమస్యను సత్వరమే పరిష్కరిస్తామని దివ్యాంగులకు కలెక్టర్ భరోసా కల్పించారు. అనంతరం డిడబ్ల్యూటి పిడి రామ్‌గోపాల్‌రెడ్డిని కలిసి సమస్యలను వివరించారు. మూడు చక్రాల మోటర్ వెహికల్‌లు డిస్ట్రిబ్యూషన్ చేయాలని కోరారు. అదే విధంగా దివ్యాంగుల సబ్సిడీ లోన్స్ 3 సంవత్సరాల నుండి ఇవ్వలేదని లోన్స్ ద్రా తీయాలని కోరారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ దివ్యాంగుల జిల్లా మహిళ అధ్యక్షురాలు జింగిపల్లి ఉప్పలమ్మ, ఖమ్మం నగర అధ్యక్షులు చైతన్య, ముదిగొండ అధ్యక్షులు నూకపోగు కోటి, 58డివిజన్ అధ్యక్షులు అంబడి శ్రీను, నగర అధ్యక్షురాలు సుకన్య, ఉద్యోగుల సంఘం అధ్యక్షులు జంగిపల్లి శ్రీను, పలువురు దివ్యాంగులు పాల్గొన్నారు.




## రోగాలను దూరం చేసే శక్తి యోగాకి ఉంది

### జిల్లా జడ్జి జి.రాజగోపాల్

ఖమ్మం లీగల్, జూన్ 21, ప్రభాతవార్త: కొన్ని రకాల శారీరక, మానసిక రోగాలను దూరం చేసే శక్తి యోగాకి ఉందని కాబట్టి ఈ సనాతన ప్రక్రియని అందరూ పాటించాలని ఖమ్మం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రాజగోపాల్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా న్యాయశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం యోగదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాదం యోగా సంస్థ వారు వివిధ యోగాసనాల గురించి వివరించారు. అనంతరం జిల్లా న్యాయమూర్తి రాజగోపాల్ మాట్లాడుతూ మానసిక శారీరక సమతుల్యం యోగా ద్వారా సాధ్యమవుతుందని కాబట్టి ఈ ఒక్కరోజే కాకుండా మిగిలిన 364రోజులు యోగాని అభ్యసించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు కె.ఉమాదేవి, వి.అపర్ణ, ఎం.అర్చనా కుమారి, డి.రాంప్రసాదరావు, కె.వి.చంద్రశేఖరరావు, ఎం.కల్పన, కె.దీప, బి.రజిని, వై.బిందుప్రియ, వి.మాధవి, బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు నేరెళ్ల శ్రీనివాసరావు, చింతనిప్పు వెంకట్ పాల్గొన్నారు.

## పాఠశాలల మరమ్మతుల పనులను వేగవంతం చేయాలి ; కలెక్టర్

కొత్తగూడెం కలెక్టరేట్, జూన్21 – ప్రభాతవార్త: జిల్లాలోని పాఠశాలల మరమ్మతుల పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కలెక్టర్ జితేశ్ వి పాటిల్, అదనపు కలెక్టర్ విద్యాచందనతో కలిసి ఈ కార్యక్రమంలో నీటి పారుదల, పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ, మున్సిపల్, పీఎస్ఈడబ్ల్యూఐడీసీ ఈఈలతో వీడియో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు జిల్లాలోని 697 పాఠశాలలో చేపట్టిన





మరమ్మతులపై ఇంజినీర్లకు పలు సూచనలు చేశారు. పాఠశాలలో తాగునీటి సరఫరాకు స్టీల్‌ట్యాంకును ఏర్పాటు చేసిన దానికి సెడ్మెంట్ ఫిల్టర్‌ను బిగించాలన్నారు. భోజన సమయంలో చేతులు, ప్లేట్లను శుభ్రం చేసుకోడానికి స్టీల్ వాష్‌బేసిన్‌ను ఏర్పాటు చేయాలన్నారు. ఇంకుడు గుంతలను నిర్మించి వినియోగించిన నీటిని వాటిల్లోకి మళ్లించాలన్నారు. ఎలక్ట్రిక్ వైరింగ్‌ను కన్సిల్ పద్ధతిలో చేయించాలని, ట్యూబ్‌లైట్, ఫ్యాన్లను బిగించాలన్నారు. వాష్‌రూంలలో టైల్స్‌కు బదులు కాంక్రీట్ ఫ్లోరింగ్ చేయించి రెడాక్సైడ్ పెయింట్‌ను వేయాలని దీనితో వ్యయం తగ్గడంతో పాటు పిల్లలు జారి పడకుండా ఉంటారన్నారు. పైకప్పుకు జీఐపీట్‌ను బిగించాలన్నారు. పాఠశాల ఆవరణలో ఎత్తైన చెట్లను నాటాలని, ఆహ్లాదానికి పూలమొక్కలను ఏర్పాటు చేయాలన్నారు. మొక్కలు నాటే కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాస్, ఆర్అండ్‌బీ ఈఈ వెంకటేశ్వర్లు, విద్యాశాఖాధికారి వెంకటేశ్వరాచారి, వివిధశాఖల అధికారులు నాగేశ్వరరావు, రవికుమార్, రాజేశ్, నాగజ్యోతి, రంగారావు, అన్ని మండలాల ఎంపీడీవోలు, ఎంఈవోలు పాల్గొన్నారు.

## విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలి

### అధికారులకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ ఆదేశాలు

ఖమ్మం,జూన్ 21, ప్రభాతవార్త:



అధికారులు, సిబ్బంది తమ తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బందితో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవస్థపై గట్టి నమ్మకం ఉన్నట్లు అందరు అధికారులు బాధ్యతాయుతంగా తమ తమ విధుల నిర్వహణ చేయాలన్నారు. పరిపాలనలో భాగంగా పథకాల అమలు, లబ్ది చిట్ట చివరి లబ్దిదారునికి అందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఫైళ్ల నిర్వహణ అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగులకు పర్సనల్ ఫైనాన్స్, ఇన్వెస్ట్‌మెంట్‌పై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఉద్యోగులకు హెల్త్‌క్యాంపు నిర్వహించి, అందరి హెల్త్‌ప్రొఫైల్ సేకరించనున్నట్లు ఇందుపై పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు. ఆరోగ్యం ఎంతో ప్రధానమైనదని, ఆరోగ్యాన్ని,కుటుంబాన్ని బ్యాలెన్స్ చేసుకుంటూ విధుల నిర్వహణ చేయాలన్నారు. కార్యాలయాల సముదాయంలో డ్రైనింగ్ హాల్, టాయిలెట్స్, త్రాగునీరు, కనీస మౌళిక సదుపాయాల కల్పన గురించి అడిగి తెలుసుకున్నారు. వందశాతం ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలన్నారు. ప్లాస్టిక్ రహితంగా కార్యాలయాల నిర్వహణ చేపట్టాలన్నారు. జిల్లా అధికారులను సమస్యల గురించి అడిగి కావాల్సిన సామాగ్రి,చేపట్టాల్సిన చర్యలపై నివేదిక సమర్పించాల్సిందిగా తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్, అధికారులను పరిచయం చేసుకున్నారు. అధికారులు, సిబ్బంది కలెక్టర్‌కి అభినందనలు తెలిపారు. అనంతరం కలెక్టర్, భవన సముదాయం అంతా కలియతిరిగి కార్యాలయాలను పరిశీలించారు. సంక్షేమ అధికారి కార్యాలయం గ్రౌండ్‌ఫ్లోర్‌లో ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. భావన సముదాయంలో బ్యాంకు, ఏటీఎం ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. మీ సేవ కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. అవసరాలను బట్టి కార్యాలయాలు మార్పులు చేయాలన్నారు.వచ్చదనాన్ని పెంపొందించాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.మధుసూదన్‌నాయక్, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం.రాజేశ్వరి, డీఆర్డీవో సన్యాసయ్య, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ ఏవో అరుణ, కేర్ టేకర్ వెంకన్న, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి రవాణాకు అడ్డుకట్ట

## రైలురోడ్డు మార్గాల్లో నిరంతరం నిఘా

## గంజాయి విక్రయదారుల లింకులపై దృష్టి

## మూలాలను కనిపెట్టి పిడియాక్ట్ అమలు

## వీడియో కాన్ఫరెన్స్‌లో కమిషనర్

క్రైం ఖమ్మం, జూన్ 21, ప్రభాతవార్త: రాష్ట్రాల సరిహద్దు నుండి ఖమ్మం నగర శివారు పట్టణంలోకి అక్రమ మార్గంలో గంజాయి రవాణా చేస్తున్న వాటి మూలాలను వెలికి తీయాలని జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ ఆదేశించారు. శుక్రవారం ఖమ్మంనగరంలోని పోలీస్ కమీషనరేట్ కార్యాలయం నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రాల సరిహద్దు నుండి రైలు రోడ్డు మార్గాల్లో రవాణా సదుపాయం ఉన్న





ప్రధాన మార్గాలను గుర్తించాలని ఆదేశించారు. అంతర్ రాష్ట్రాల నుండి జిల్లా మీదుగా ఇతర రాష్ట్రాలకు తరలించే అవకాశం ఉన్న గంజాయి రవాణాకు అడ్డుకట్ట వేయాలన్నారు. స్థానిక పోలీసులు టాస్క్‌ఫోర్స్ బృందాలు దృష్టి సారించాలని కోరారు. విక్రయదారుల వరకు సరఫరా లింకులపై పోలీసులు డేగ కన్ను ఉంచాలని సూచించారు. గంజాయి మత్తులో యువత కార్మికులు తమ స్నేహితులతో కలిసి దమ్ము కొట్టేందుకు సిద్ధపడుతున్నారని పేర్కొన్నారు. ప్రధానంగా పట్టణ నగర శివారులో నిఘా పెంచి దమ్ముకొడుతున్న వారిని అదుపులోకి తీసుకోవాలని వివరించారు. గంజాయి స్మగ్లరులు కొందరు పాన్ డబ్బాలను అడ్డాలుగా మార్చుకుంటున్నట్లు సమాచారం ఉందన్నారు. నిరంతరం బందోబస్తు అదనపు టాస్క్‌ఫోర్స్ సహకారంతో క్షేత్ర స్థాయిలో అప్రమత్తంగా ఉండా లన్నారు. అదే విధంగా డ్రగ్స్ వాడటం వల్ల జరిగే తస్ప రిణామాల గురించి విద్యాలయాలు కళాశాలల్లో బహిరంగ ప్రదేశాల్లో అవగాహన కల్పించాలన్నారు. కళాశాలలో ఈ విష సంస్కృతి విస్తు రిస్తే ఒక విద్యార్థిని చూసి మరొకరు గంజాయికి అలవాటు పడే ప్రమాదం ఉందని అభిప్రాయపడ్డారు. మాదక ద్రవ్యాలు గంజాయి సరఫరా చేస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలు అడ్డుకునేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పెండింగ్ గంజాయి కేసులపై పోలీసుల యంత్రాంగంతో నిర్వహించిన వీడియో సమీక్ష సమావేశంలో స్పెషల్ బ్రాంచ్ ఏసిపి దాసరి ప్రసన్న కుమార్, సిఐ స్వామి, రామకృష్ణ పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రిలో యోగా దినోత్సవం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం ఏరియా ఆసుపత్రి నందు 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఆయూష్ డిపార్టుమెంట్ తరుపున ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా ఆర్ఎంవో డా.రాజశేఖర్‌రెడ్డి హాజరయ్యారు. యోగ వలన కలిగే ఆరోగ్య ఉపయోగాలను వివరించారు. జిల్లాలోని ఆయుష్ డాక్టర్‌లు, పారమెడికల్, యోగా గురువు కృష్ణ మారాయి. హస్పిటల్ నర్సింగ్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఒలింపిక్ డే రన్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే డా.తెల్లం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఒలింపిక్ డే సందర్భంగా 20వ తేదీ దమ్మపేటలో ప్రారంభమైన ఒలింపిక్ డే రన్ శుక్రవారం ఉదయం 6 గంటలకు భద్రాచలం చేరుకుంది. ఈ రన్‌కు క్రీడా జ్యోతిని స్థానిక నన్నపనేని పాఠశాల వద్ద భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .. ఒలింపిక్ క్రీడలు క్రీడా జగత్తులో మొదటి స్థానాన్ని కలిగి ఉన్నాయని, ఈ క్రీడల పట్ల అవగాహన గురించి ఒలింపిక్ డే రన్ నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఒలింపిక్‌డే రన్ స్ఫూర్తితో భద్రాచలం నియోజకవర్గం నుంచి అనేకమంది క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అథ్లెటిక్ కోచ్ జన్ను, గిరిప్రసాద్, బీపీఎల్ స్కూల్ పీడీ దుర్గారావు, జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరి పీ.నాగేందర్, జిల్లా బేస్ బాల్ సెక్రటరి ఈ.ప్రవీన్, పీడీ శ్వేత, ఇందు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న గంజాయి స్వాధీనం

**-చాకచక్యంగా పట్టుకున్న ఎక్సైజ్ సిబ్బంది**

**-228.100 కేజీల గంజాయి స్వాధీనం**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

అక్రమంగా ఎండు గంజాయిని కొనుగోలు చేసి భద్రాచలం మీదుగా దుమ్ముగూడెం మండలం వైపు గంజాయి తరలిస్తున్న వాహనాన్ని ఎక్సైజ్ సిబ్బంది శుక్రవారం చాకచక్యంగా దాడి చేసి పట్టుకున్నారు. ఎక్సైజ్ ఖమ్మం అసిస్టెంట్ కమీషనర్ జి.గణేష్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కే.తిరుపతి, ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ సీ.ఐ శ్రీనివాస్, భద్రాచలంలోని ఆర్టీఏ చెక్‌పోస్టు సమీపంలో వాహన తనిఖీలు చేపట్టగా టీఎస్‌వో5బీపీ1495 నెంబర్ గల కారును ఆర్టీఏ చెక్‌పోస్టు వద్ద ఆపడానికి ప్రయత్నించగా కారు ఆపకుండా పారిపోతుండగా ఎక్సైజ్ సిబ్బంది కారును వెంబడించారు. అట్టి కారు దుమ్ముగూడెం మండలం వైపు వెళ్తుండగా లక్ష్మీనగరం గ్రామ శివారులో అట్టి వాహనాన్ని ఆపారు. అందులో తనిఖీ చేయగా సుమారు 228.100 కేజీల గంజాయి ఉన్నట్లు గురించారు. తమిళనాడు రాష్ట్రానికి చెందిన కిష్టాఫర్ శివగురు, రకుల్‌బోస్‌లను అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద రెండు సెల్‌ఫోన్‌లు, రూ.5500ల నగదు, శ్రీలంక, బంగ్లాదేశ్‌లకు చెందిన కరెన్సీ పట్టుపడింది. పట్టుకున్న గంజాయి విలువ సుమారు రూ.65లక్షలుగా ఎక్సైజ్ అధికారులు అంచనా వేశారు. నిందితులను, గంజాయిని, కారును స్వాధీన పరుచుకుని భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్‌కు తరలించారు. వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు భద్రాచలం ఎక్సైజ్ ఎస్‌హెచ్‌వో రహీము న్నీసా భేగం విలేకర్లకు తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్‌సిబ్బంది బాలు, సుధీర్, హరీష్, హనుమంతరావు, విజయ్, పాల్గొన్నారు.



## రైతుల రుణమాఫీపై ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం

**-రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు బత్తుల శోభన్‌బాబు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ చేస్తామని అసెంబ్లీ ఎన్నికల ముందు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీ నెరవేర్చే దిశగా అడుగులు వేస్తుందని రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రూ.2లక్షల వరకు పంట రుణాలు మాఫీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం హర్షణీయమని, రైతుబంధు సమితి దుమ్ముగూడెం మండల మాజీ అధ్యక్షుడు బత్తుల శోభన్‌బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్యాబినెట్ సమావేశంలో రైతులకు ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు రైతుల రుణాలు మాఫీ చేయాలని క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని రైతాంగానికి పండుగ రోజు అని ఆయన తెలిపారు. గతం ప్రభుత్వంల కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాటను నిలపెట్టుకుందని, అందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్‌బిఐటిలో ఘనంగా యోగా దినోత్సవం

ఖమ్మం, విద్యావిభాగం, జూన్ 21, ప్రభాతవార్త:




అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా స్థానిక ఎస్‌బిఐటి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం యోగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్ధులకు యోగా టీచర్ ఝాన్సీ ఆధ్వర్యంలో వివిధ ఆసనాల్లో పోటీలు నిర్వహించారు. అనంతరం కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ ప్రపంచ దేశాలకు మన దేశం అందించిన వర ప్రసాదం యోగా అన్నారు. సంపూర్ణ ఆరోగ్యంకు యోగా అందరికి ఉపయోగపడుతుందన్నారు. విద్యార్ధులు చదువుల్లో ఒత్తిడి తగ్గించుకోవడానికి యోగా దివ్యఔషదంగా ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్ధులు తేజస్వి, లక్ష్మీప్రసన్న, లక్ష్మీనాగేశ్వరి, ప్రవల్లిక, ఉదయశ్రీ, ఉమాలకు ఆర్‌జెసి కృష్ణ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా.జి.ధాత్రి ప్రిన్సిపాల్ డా.జి.రాజ్‌కుమార్, వైస్ ప్రిన్సిపల్ డా.కె.అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్ గంధం శ్రీనివాసరావు, డా.ఎ.వి.వి.శివప్రసాద్, జి.ప్రవీణ్‌కుమార్ డా.జె.రవీంద్రబాబు, డా.యన్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

**-మరిపెడ సిఐ హతిరాం**

మరిపెడ,జూన్21,ప్రభాతవార్త



యోగతోనే ప్రతి మనిషికి సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని అదేవిధంగా మానసిక, శారీరక దృఢత్వం లభిస్తుందని ఒత్తిడితో కూడుకున్న పోలీసులకు మానసిక ఆరోగ్యం ప్రధానమని మరిపెడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ హతిరాం అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక హార్ట్‌ఫుల్‌నెస్ ఆద్యాత్మిక శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో పోలీసులకు యోగా, ద్యాన శిక్షణను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఒత్తిడి నుండి ఉపశమనం పొందడానికి యోగా తప్పనిసరి అన్నారు. యోగాసనాలు, ప్రాణయామం, ముద్రలు, ద్యాన కార్యక్రమంలో పోలీసులు చురుగ్గా పాల్గొన్నట్లు తెలిపారు. ఎస్సైలు సంతోష్, ఝాన్సీ, విజయ్‌రామ్, ద్యానశిక్షకులు నరేందర్, జనార్ధనాచారి, శ్రీనివాస్, యాదగిరి పోలీసులు పాల్గొన్నారు.

## లింగ్యాతండా(బి)లో త్రీఫేస్ విద్యుత్ ఏర్పాటు

కురవి,జూన్21,ప్రభాతవార్త



మండలంలోని లింగ్యతండా(బి) గ్రామపంచాయతీకి దాదాపు రూ.5లక్షల ఖర్చుతో గొల్లచర్ల సబ్‌స్టేషన్ నుండి లింగ్యతండాకు 11కేవి త్రిఫేస్ విద్యుత్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ గ్రామపార్టీ అధ్యక్షుడు మాలోతు హరిలాల్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే రామచంద్రునాయక్ సహకారంతోనే ఈ విద్యుత్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పది సంవత్సరాలు కాలం వెళ్లదీశారే తప్పా ఏలాంటి పనులు చేయలేదన్నారు. తాళ్లసంకీస సబ్‌స్టేషన్ నుండి వస్తున్న విద్యుత్ ఎప్పుడు ఉంటుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. అదేవిధంగా తండాల్లో ఇళ్లపై నుండి వెళ్తున్న విద్యుత్ తీగెలను కూడా మార్చడానికి రూ.లక్షతో పనులు చేపట్టడం జరిగిందన్నారు. తండావాసులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు. ఆయన వెంట మాలోతు రమేష్‌నాయక్, సంతోష్‌నాయక్, తండావాసులు ఉన్నారు.

## విద్యుత్‌షాక్‌తో గేదె మృతి

బయ్యారం,జూన్21,ప్రభాతవార్త



మండలంలోని కొత్త ఇర్సులాపురం గ్రామానికి చెందిన బయ్య శ్రీనివాస్ సూడి గేదె మేత కోసం వెళ్లగా మోటారుబావి వద్ద తెగిపడి ఉన్న విద్యుత్ తీగెలు తగిలి గేదె అక్కడికక్కడే మృతిచెందింది. దీని విలువ సుమారు 70వేలు ఉంటుందని గేదె యజమాని విచారం వ్యక్తం చేశారు. గేదెకు ఇన్సూరెన్స్ ఇప్పించాలని పశువైద్యాధికారిని కోరుతున్నట్లు తెలిపారు.

## ప్రభుత్వం తీసుకున్న భూమికి బదులుగా భూమిని కేటాయించాలి

మరిపెడ,జూన్21,ప్రభాతవార్త



బృహత్ పల్లె ప్రకృతి వనం కోసం తమ నుండి సేద్యం చేస్తున్న భూమిని తీసుకున్న ప్రభుత్వం మరోచోట భూమిని వెంటనే కేటాయించాలని భూఇమిని కోల్పోయిన రైతులు డిమాండ్ చేశారు. మండలంలోని బుర్హాన్‌పురం శివారులో బృహత్ పల్లెప్రకృతి వనం ఎదుట వారు మాట్లాడుతూ గత నలబై సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న ఇనాం భూమికి 2007లో ప్రభుత్వం పట్టాలు ఇచ్చిందన్నారు. 2020లో నాటి ప్రభుత్వం బృహత్ పల్లెప్రకృతివనం ఏర్పాటు చేసేందుకు భూమా లింగయ్య, సాలయ్యలకు చెందిన 161/7 సర్వే నెంబర్‌లోని ఎకరం పది గుంటల వ్యవసాయ భూమిని తీసుకొని అందుకు బదులుగా వేరేచోట తమకు భూమిని కేటాయిస్తానని రెవెన్యూ అధికారులు హామి ఇచ్చారని ఇప్పటి వరకు కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. మరిపెడ తహశీల్దారు కార్యాలయంలో పలుమార్లు మొరపెట్టుకున్నా అధికారులు దాటవేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సదరు భూమిపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్న తమకు వేరే జీవనాదారం లేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే తమకు భూమిని కేటాయించాలని వేడుకున్నారు. ఈ నిరసనలో భూమా వీరయ్య, కోట శ్యామ్ సుందర్‌రెడ్డి, పెరుమాళ్ల వీరబాబు, పాల వెంకన్న, బాల ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

నెక్కొండ, జూన్ 21, ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన అన్నారపు వీరన్న తల్లి అన్నారపు ఎల్లమ్మ అనారోగ్యంతో మృతిచెందగా నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి శికుమార్‌లు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వారితో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రగు, మండల నాయకులు కుసుమ చెన్నకేశవులు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, మార్కెట్ డైరెక్టర్ బొమ్మరబోఇన రమేష్,పొలిశెట్టి బాను, రామారపు రాము, గంధం సుధాకర్, రావుల నరసింహారెడ్డి, వనం ఏకాంతం, లైసెట్టి వినయ్, పెదకాసు మల్లమ్మ, తదితరులు మృతురాలి కుటుంబ సభ్యులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.